




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 278 | ది. 14-1-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 278 | Date : 14-1-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# సంక్రాంతి పండుగ వేళ స్వగ్రామం లో సీఎం కుటుంబం

## తిరుపతిలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**చంద్రగిరి,జనవరి 13 (వార్తాప్రభ) :** ప్రజారోగ్య ప్రాజెక్టు సంజీవనిని చిత్తూరు జిల్లాకు విస్తరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిజినెర్వ్ సెంటర్ సేవల్ని ప్రారంభించారు. గత ఏడాది కుప్పంలో పైలట్ గా ప్రారంభించిన డిజి నెర్వ్ సెంటర్ డిజిటల్ హెల్త్ రికార్డుల సేవల్ని చిత్తూరు జిల్లాకు కూడా విస్తరించారు. తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు నారావారిపల్లెలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సంజీవని ప్రాజెక్టును విస్తరించేలా డిజినెర్వ్ సెంటర్ సేవల్ని ప్రారంభించారు. సంక్రాంతి పండుగ వేడుకల కోసం కుటుంబ సభ్యులతో సహా నారావారిపల్లెకు వెళ్లిన సీఎం ఇవాళ స్వగ్రామం సహా తిరుపతిలలో వేర్వేరు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నారావారిపల్లెలో రూ.4.27 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే స్వగ్రామంలో యువత నైపుణ్యాలు పెంచేలా రూ.1.4 కోట్ల తో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. దీంతో పాటు రూ.77 లక్షలతో ఎ.రంగంపేట – భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం వరకూ నిర్మించిన నూతన రహదారిని కూడా సీఎం ప్రారంభించారు. 30 పడకల నుంచి 50 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమైంది. తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో రూ.45 లక్షలతో నిర్మించిన పేషెంట్ అటెండెంట్ అమినిటీస్ కాంప్లెక్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. శ్రీవేంకటేశ్వరా యూనివర్సిటీ లో రూ.7.5 కోట్లతో నిర్మించిన యూత్ హాస్టల్, రూ.5 కోట్లతో నిర్మించిన మహిళా హాస్టల్ ను సీఎం ప్రారంభోత్సవం చేశారు.

**నీటి తరలింపు ప్రాజెక్టుకు సీఎం శంకుస్థాపన :** నారావారిపల్లె సమీపంలో రూ.126 కోట్లతో నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్ కు, మూలపల్లి చెరువు సహా మరో 4 చెరువులకు నీటిని తరలించే పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న పశువుల వసతి నిర్మాణానికి కూడా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎస్వీ యూనివర్సిటీలో పరిశోధన ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా రూ.6 కోట్లతో కేంద్రీకృత పరిశోధనా ల్యాబ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.5.03 కోట్లతో అకడెమిక్ బిల్డింగ్ 2వ అంతస్తు నిర్మాణానికి, రూ.2.91 కోట్లతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ జి నరసింహ యాదవ్ జిల్లా కలెక్టర్ సహా ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# ఈ నెలాఖరు లోపు వెయ్యి కోట్లు

- 15వ ఆర్థిక సంఘం పెండింగ్ నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్
- వచ్చే నెలలో మిగిలిన నిధులు విడుదల చేస్తామన్న కేంద్రం
- నిధుల వినియోగం కోసం మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జనవరి 13 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు పూర్తైన నేపథ్యంలో, గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, అధికారుల నిరంతర కృషి, సంప్రదింపుల ఫలితంగా నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రామ పంచాయితీలకు రావాల్సిన సుమారు రూ. 2500 కోట్ల పెండింగ్ నిధులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఈ నెలాఖరు లోపు కనీసం రూ. వెయ్యి కోట్లను కేంద్రం విడుదల చేయనున్నట్టు సమాచారం. మిగిలిన నిధులను వచ్చే నెలలో విడుదల చేసేందుకు కేంద్రం అంగీకరించిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ఆదేశాలతో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల నిధులను వెంటనే వినియోగించుకునేలా పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం అన్ని జిల్లాలకు మెమో జారీ చేసి, నిధుల వినియోగంలో డిజిటల్ ప్రక్రియను తప్పనిసరి చేసింది. 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ప్రతి గ్రామ పంచాయతీ ప్రత్యేక బ్యాంకు ఖాతాను నిర్వహించాల్సి ఉంటుంది. ఆ ఖాతాను పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పోర్టల్‌లో నమోదు చేసి యూనిక్ ఏజెన్సీ కోడ్ పొందాలి. అదే సమయంలో ఈ గ్రామ స్వరాజ్? పోర్టల్‌లో కూడా ఆ బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేయాలి. నిధుల వినియోగానికి మేకర్, చెకర్‌గా వ్యవహరించే వారి డిజిటల్ సంతకాలను ఈ గ్రామ స్వరాజ్? పోర్టల్? లో నమోదు చేసి సంబంధిత ఎంపీడీఓ ద్వారా ఆమోదం పొందాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీల్లో ఉపసర్పంచ్ మేకర్‌గా, సర్పంచ్ చెకర్‌గా వ్యవహరిస్తారని ప్రభుత్వం మరో సారి స్పష్టం చేసింది. ఈ ప్రక్రియకు క్లాస్ nullnull 3 డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్లు తప్పనిసరి కాగా, సైనింగ్, ఎన్‌క్రిప్షన్ సౌకర్యంతో పాటు యూఎస్బీ టోకెన్ కూడా ఉండాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తయిన తర్వాతే 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉంటుందని పంచాయతీరాజ్ శాఖ స్పష్టం చేసింది. అందువల్ల రాష్ట్రంలోని అన్ని జిల్లా పంచాయతీ అధికారులు అవసరమైన డిజిటల్ సంతకాలను జీఈఎం పోర్టల్, ఈ–ప్రోక్యూర్‌మెంట్ లేదా ఇతర టెండర్ విధానాల ద్వారా వెంటనే సేకరించి, నమోదు ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి 15 ఆర్థిక సంఘం నిధులను వినియోగించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ శృతి ఓజా అన్ని జిల్లాల పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారి చేశారు

# ఏపీ ఎక్సైజ్ పాలసీలో కీలక మార్పులు : ముఖేష్ కుమార్ మీనా

- బార్లపై అదనపు పన్ను రద్దు
- ఇక ఎక్కడ కొన్నా ఒకటే రేటు

**అమరావతి,జనవరి 13 (వార్తాప్రభ) :** బార్లపై విధిస్తున్న అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ను పూర్తిగా రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఏపీ ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా కీలక ఉత్తర్వులు జారీ చేశారు. 2019 నవంబర్ నుంచి అమల్లో ఉన్న ప్రత్యేక అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ను తొలగిస్తూ జీఓ ఎంఎస్ నంబర్ 24ను మంగళవారం జారీ చేశారు. ఈ నిర్ణయం ప్రకారం బార్ల వ్యాపారులకు పెద్ద ఊరట లభించనుంది. ఇకపై ఒకే మద్యానికి రిటైల్ షాపులు, బార్ల మధ్య ధరల తేడా ఉండదు. ధరల్లో సమానత్వం తీసుకురావడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఏపీఎస్‌బీసీఎల్ డిపోల నుంచి బార్లకు సరఫరా చేసే ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్‌పై ఇకపై అదనపు పన్ను ఉండకూడదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఎక్సైజ్ చట్టాల ప్రకారం కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని, అలాగే 2025 బార్ లైసెన్స్ నిబంధనల్లో అవసరమైన సవరణలు చేయాలని నిర్ణయించారు. ఈ మార్పుల అమలుకు డైరెక్టర్ ఆఫ్ ఎక్సైజ్, డిస్టిలరీస్ కమిషనర్, ఏపీఎస్‌బీసీఎల్ అధికారులు బాధ్యత వహించనున్నారు. ఈ ఉత్తర్వులు జనవరి 13 నుంచే అమల్లోకి వస్తాయి. గతంలో రిటైల్ షాపులతో పోలిస్తే బార్లకు మద్యం ఎక్కువ ధరకు సరఫరా కావడం వల్ల వ్యాపారంలో ఇబ్బందులు ఎదురయ్యేవని వ్యాపారులు పేర్కొంటున్నారు. తాజా నిర్ణయంతో ఖర్చులు తగ్గి, బార్లకు పెద్ద ఊరట లభించిందని వారు భావిస్తున్నారు.

# సమ్మక్క-సారలక్క జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి

- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- మేడారం జాతర ఏర్పట్లపై రాష్ట మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క





**హైదరాబాద్,జనవరి 13 (వార్తాప్రభ) :** ఈనెల 28 నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఈసారి గత జాతరకానా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై నేడు డా. బీ.ఆర్ అంబేడ్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన, ఎస్సి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్, రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖామ ంత్రి దనసరి అనసూయ (సీతక్క) పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సవ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరు కాగా ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క--సారలక్క జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహా జాతరను విజయవ ంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బం దీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకుం ేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారు లను ఆదేశించారు.

# ప్రజా సమస్యలు వెలుగులోకి తేవడంలో పత్రికల పాత్ర కీలకం

- ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా 'వార్తాప్రభ' క్యాలెండర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్,జనవరి 13 (వార్తాప్రభ) :** మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ 'వార్తాప్రభ' దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ "వార్తా ప్రభ" పత్రిక యాజమాన్యానికి, ప్రతినిధులకు మరియు సిబ్బందికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

**పత్రికా రంగాన్ని అభినందించిన ఎంపీ:** ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ముఖ్యంగా నియోజకవర్గ స్థాయిలోని ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో 'వార్తాప్రభ' పత్రిక చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు బీజేపీ నాయకులు పత్రికా రంగం పట్ల తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "వార్తా ప్రభ" జిల్లా ఇంచార్జ్ బైరోజు మహేష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రైమ్ రిపోర్టర్ రాజమణి మరియు జర్నలిస్టులు సాయికుమార్ , హేమలత మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు

**అమరావతి,జనవరి 13 (వార్తాప్రభ) :** రేపు భోగి పండుగ (జనవరి 14) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి ముగ్గులతో తెలుగు లోగిళ్లు కళకళలాడుతున్న వేళ, ప్రతి ఒక్కరూ ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. "దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా కోరుకుంటున్నాను. ప్రజల ఆశావహ దృక్పథంతో కూడిన ఆలోచనలు సాకారం కావాలి. అందుకు నేను మీకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.


### NOTICE

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE ( SENIOR DIVISION) : VIJAYAWADA

I.P.NO. 51/2025

Between:

Gonnabathula S.S.V. Narasimhachari. ...........Petitioner

AND

Boyidapu Chinni and others ......... Respondents

To

R6. Thota Bujji, S/o Totha Chenchaiah, residing at D.No. 5-56, Dwaraka Nagar, Mangalagiri HO., Mangalagiri, Guntur-522503.

R7. Chekuri Hari Babu, residing at Door No. 27-14-52, Ground Floor, Laptop Service, Mahalakshmi Towers, near Buckinghampet Post office, Governorpet, Vijayawada-2. Ph: 9848096187

R10. Jonnala Surendra Babu, S/o Krishna Rao Jonnala , resident of D.No. 41-1-76B, Tadikondavari Street, Krishnalanka, Vijayawada-520013.

The above named Petitioner filed the above I.P., to declare him as Insolvent and the said petition was posted to 19.01.2026 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.

(By Order of the Court)

M.Anuradha, Advocate Vijayawada.

VIJAYAWADA, 13-01-2026.

### మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ

E.P. No. 27/2025

IN

O.S. No. 197/2023

Between :

శెనగశెట్టి రమాదేవి ... డిక్రీ హోల్డర్ (D.Hr)

మరియు

శంబొన అన్నాజీరావు ... జడ్జిమెంట్ డెటార్ (J.Dr)

**జడ్జిమెంట్ డెటార్ (J.Dr) :**

శంబొన అన్నాజీరావు, S/o. సన్యాసి లింగం, నివాసం : డోర్ నెం. 21-12-188, అన్నాజీరావు రోడ్డు, మధురానగర్, విజయవాడ.

పై నెంబరు పిటిషన్ నందు జడ్జిమెంట్ డెటారుకు నోటీసు అమలు కానందున సదరు పిటిషన్‌లోని జడ్జిమెంట్ డెటార్ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 27-01-2026 వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు జడ్జిమెంట్ డెటార్‌ను స్వయముగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలను తెలుపుకొనవలసినదిగా ఆర్డర్ వేసి యున్నారు. లేని యెడల సదరు పిటిషనులో జడ్జిమెంట్ డెటార్‌ను పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయటమైనది.

**వాయిదా తేది : 27-01-2026**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు

ASAPU ESWARA RAO M.B.A., LL.M., Advocate

# 29-28-64, Suryaraopet, Dasarivari Street, Vijayawada-520002.

Cell : 9398971289

13-01-2026

### IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA

O.S. No. 51/2025

Between :

State Bank of India, Machavaram Branch, Represented by its Present Branch Manager, Amit Kumar, S/o. Shri Rajendra Prasad, Vijayawada. ... Plaintiff

And

William Ratna Raju Devadasi ... Defendant

**Address :**

**Defendant :**

William Ratna Raju Devadasi, S/o. Rajadas, R/o. D.No. 42-38-3A, Adithi Veedhi, Old Harsha School, Ajith Singh Nagar, Vijayawada-520015.

పై నెంబర్ దావాలోని ప్రతివాదికి దావా సమన్లు శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసి యున్నారు. కావున సదరు ప్రతివాది అయిన William Ratna Raju Devadasi, ది. 23-02-2026 వ తేదీన ఉదయం గం. 10-30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ లేదా వకీల్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ వరోక్షమునందు తీర్మానించబడునని తెలియ పరచడమైనది.

**వాయిదా తేది : 23-02-2026**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

T. BHAIRRAJU, Advocate

Flat No. GF-1, MAK Grandeur Apartments, Brahmaiah Pantulu Street, Satyanarayanapuram, Vijayawada-520011.

Ph. No. 9848263285

13-01-2026

### COURT NOTICE

IN THE HON'BLE COURT OF THE VII ADDL CIVIL JUDGE ( SENIOR DIVISION) : VIJAYAWADA

O.S.NO. 258/2025

Between :

Tata Nagamani Rep. by her GPA Holder Tata Sambasiva rao .... Plaintiff

AND

Kanikicherla Harima Venkata Hemanth Kumar and another .... Defendants

To

D1 Kanikicherla Harirama Venkata Hemanth, S/o Late Kanikicherla Prasad, R/o D.No.7B-14-9, Karicharla Vari street, Eastern street, Eluru-534001.

D2 Gudivada Likhitha, D/o Late Prasad W/o Sai Prakash, R/o D.No.25-12-1, JohnStreet, 3 rd Floor, Sairam xerox up stair, N.R.Peta, Eluru.

The above named Plaintiff filed the above suit against both you to pass a Decree and judgement in her favour against the Estate of the Deceased Kanikicherla Prasad which is lying in your hands for the suit amount of Rs.38,89,899/- and the said suit was posted to 20.01.2026 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition willbe decided setting you exparte.

(By Order of the Court)

Ch.Ajay Kumar, Advocate

Jadagamvari Street Suryaraopet, Vijayawada-2

VIJAYAWADA. DT.13-01-2026

### పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయున దేమనగా, నా క్లయింట్లు గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం, మున్నంగి గ్రామ కాపురస్తులు 1) (లేటు) వంగా శివనాగిరెడ్డి గారి భార్య వంగా శివపార్వతి; 2) (లేటు) వంగా శివనాగిరెడ్డి గారి కుమారుడు వంగా విష్ణువర్ధన్‌రెడ్డి అను వారిలో 1వ వారికి భర్తగారున్నూ, 2వ వారికి తండ్రిగారున్నూ అయిన వంగా శివనాగిరెడ్డి గారు వారి జీవితకాలంలో ది.01-07-2014వ తేదీన ఖాళీ స్థలమును క్రయమును పొంది, కొల్లిపర సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో 1వ పుస్తకం, నెం.558/2014రుగా రిజిస్ట్రీ కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా వారికి సంక్రమించి, అనుభవిస్తూ సదరు ఆస్తిని గురించి ఎట్టి లిఖిత వాగ్రూపక చర్యలు జరుపకుండా ది.04-05-2020వ తేదీన స్వర్గస్తులైనారు. వారికి సంక్రమించిన సదరు స్థిరాస్తికి సంబంధించి లింకు దస్తావేజు (ది.07-04-1956) నెం.211/1956గా గల శ్రీపెదపాలెం సబ్‌రిజిస్ట్రారు కార్యాలయం (దుగ్గిరాల ఎస్ఆర్ఓ) దస్తావేజు ఒరిజినల్ మరి కొన్ని దస్తావేజులను తీసుకొని విజయవాడ గాంధీనగర్‌లో జిరాక్సు తీసుకొనుటకు ది.06-01-2026వ తేదీన వచ్చియుండగా, నెం.211/1956 దస్తావేజు జారిపడిపోయినది. అంతట ఆ ప్రదేశములో ఎక్కడ వెతకినా కనిపించలేదు. అంతేగాని నా క్లయింట్లు సదరు దస్తావేజును ఏవిధముగానూ దుర్వినియోగము చేయలేదని మరియు ఎవరికి తాకట్టు పెట్టుటగానీ, మరేవిధమైన అన్యాక్రాంతములు చేయలేదని ఇందుమూలముగా తెలియ జేయుటమైనది. ఎవరికైనా దొరికిన యెడల నాకుగానీ, నా క్లయింట్లకు గానీ వారం రోజులలోపుగా తెలియపరచగలరు. ఎవరైనా సదరు దస్తావేజును దుర్వినియోగపరచిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బద్దులు కాగలరు.

DODLA LAKSHMANA RAO, Advocate & Notary

#21-10/1-125/F, 2nd Line, Teachers Colony, Mutyalampadu, Vijayawada-520011,

Cell: 9440326897

### పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు, పాలవారి బజారు, జిఎస్ఆర్ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.టి2, డోరు నెం.7-94/7/1 కాపురస్తురాలు ఆవుల రామకృష్ణప్రసాద్ గారి కుమార్తె ఆవుల సుప్రియ అను నాపేరిట విజయవాడ పాస్‌పోర్టు కార్యాలయంలో ది.19-03-2024లో జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. ఎక్స్4888313 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌ను ది.23-12-2025వ తేదీన విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుండి ఆటోలో ఇంటికి వచ్చుచుండగా మార్గమధ్యంలో జారిపడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియవరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 7013615383

## లయన్ మేల్విన్ జోన్స్ జన్మదినం సందర్భంగా 200 మందికి అన్నదాన కార్యక్రమం..



**విజయవాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు లయన్ మెల్విన్ జోన్స్ పుట్టినరోజు సందర్భంగా డిస్ట్రిక్ గవర్నర్ వివిపిఎస్ ఆంజనేయులు పిలుపుతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెగాసిటీ మైత్రి ఆధ్వర్యంలో విజయవాడ కనకదుర్గ నగర్ విజయేశ్వర స్వామి టెంపుల్ ఆవరణలో 200మందికి అన్నప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా పూర్వ గవర్నర్ వివి సాయి వరప్రసాద్, క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పి వి ఎస్ ఎం ఎస్ ప్రసాద్, చైర్ పర్సన్ కొప్పురావూరి దిలీప్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రంగారావు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## 100 కుర్చీలు కంప్యూటర్ బహుకరించిన ఎన్నారై వల్లభనేని గిరిబాబు



**విస్సన్నపేట,జనవరి 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల విద్య శాఖ అధికారి కార్యాలయానికి ఎన్.ఆర్.ఐ వల్లభనేని గిరిబాబు సౌజన్యంతో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి చేతుల మీదుగా 100 కుర్చీలు ఒక కంప్యూటర్ పంపిణీ చేశారు. డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, మండల విద్యాశాఖ అధికారి శంకర్, మాగంటి సత్యనారాయణ చౌదరి (నాని ), మాగంటి సత్య జయదీప్, మోరంపూడి రవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో అధికారులు



**విస్సన్నపేట,జనవరి 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా అధికారులు బోర్డులు, ఫినిషింగ్ మెస్సులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. డివిజనల్ అభివృద్ధి అధికారిని ఏవి రమణ, మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఈఓ హరికృష్ణ కుమార్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించిన కలగర టిడిపి పెద్దలు



**విస్సన్నపేట,జనవరి 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కలగర లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని ) సారథ్యంలో పౌష్టికాహారం ఫుడ్ ను కలగర టిడిపి గ్రామ పెద్దలు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ భాస్కరరావు, వల్లభనేని వెంకటేశ్వరరావు, చెన్నారావు, సహకార సంఘ అధ్యక్షులు అన్న బాబు, పగుట్ల రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ముద్రగడ గిరి



**రౌతులపూడి,జనవరి 13 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం సార్లంక గ్రామంలో విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల సుమారు 50 ఇళ్లు కాలిపోయి, కాలిపోయిన నిలువనీడ కోల్పోయిన కుటుంబాలను చూస్తే మనసు ద్రవిస్తోందని, ఈ కష్టకాలంలో బాధితులకు ధైర్యం చెప్పేందుకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు స్వయంగా గ్రామానికి చేరుకున్నారు.

**బాధితుల తక్షణ అవసరాల కోసం:** 25కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు వంట సామాగ్రి చీరలు, టీ షర్టులు లుంగీలు, దుప్పట్లు, అందజేశారు. ఆకలితో ఉన్న వారికి పులిహోర ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు స్పందించి బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందేలా చూడాలని, వారికి పూర్తి న్యాయం చేయాలని వారికి పక్కా గృహాలు నిర్మించాలని ప్రతి బాధిత కుటుంబానికి కనీసం రూ.2లక్షలు ఆర్థిక సాయం అందించాలని డిమాండు చేశారు. బాధితులు కోలుకునే వం-కు మనమందరం వారికి అండగా నిలబడదాం అన్నారు. ఈ కార్యక్రమానికి వైసీపీ ముఖ్య నాయకులు మండల జెడ్పిటిసి గొల్లు చిన్న దివాణం, గొల్లు వెంకట రమణ మాజీ జెడ్పిటిసి సత్తిబాబు వైసీపీ రాష్ట్ర యువ నాయకులు వాసిరెడ్డి జిమిల్, వాసిరెడ్డి భాస్కర్ బాబు,కార్యకర్తలు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# భీమవరంలో పారామోటార్ అడ్వెంచర్ ప్రారంభించిన రఘురామ కృష్ణంరాజు

## •తొలి స్కై రైడ్ చేసిన కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం,జనవరి 13 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ వేడుకల్లో సంప్రదాయంతో పాటు వినోదం కూడా ఉండాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపాధ్యక్షుడు కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. భీమవరంలో ప్రజలకు కొత్త అనుభూతి అందించేందుకు పారామోటార్ ఏరియల్ అడ్వెంచర్ స్కై రైడ్‌ను జువ్వలపాలెం రోడ్, పెద్దఅమీరం, కాళ్ళ మండలం పరిధిలోని మిత్ర హాస్పిటల్ ఎదురు మైదానంలో మంగళ వారం ప్రారంభించారు. వేడుకను ప్రత్యేకంగా నిలిపేందుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తొలి స్కై రైడ్ చేశారు. దీంతో యువతతో పాటు స్థానిక ప్రజల్లో ఉత్సాహం పెరిగింది. కార్యక్రమంలో మాట్లాడిన రఘురామ కృష్ణంరాజు, సంక్రాంతి సందర్భంగా నిర్వహించే సంప్రదాయ పోటీలతో పాటు ఈ తరహా అడ్వెంచర్ కార్యక్రమాలు పండుగ ఆనందాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ స్కై రైడ్స్ నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, భీమవరానికి సంప్రదాయ పండుగలతో పాటు అడ్వెంచర్ టూరిజాన్ని పరిచయం చేస్తున్నామని చెప్పారు. తన స్కై రైడ్ అనుభవం ఎంతో ఉత్సాహభరితంగా, మర్చిపోలేనిదిగా ఉందన్నారు. యువత, పిల్లలు భద్రతతో నిర్వహిస్తున్న ఈ స్కై రైడ్స్‌లో పాల్గొనాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రోజుకు నాలుగు పారామోటార్ స్కై రైడ్స్ నిర్వహిస్తామని, ఇవి గరిష్ఠంగా 600 మీటర్ల ఎత్తుకు చేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ జుట్టుగ నాగరాజు, జిల్లా పర్యాటక అధికారి ఎ. వెంకట అప్పారావు, ఏపీ అడ్వెంచర్స్ ప్రమోటర్స్ ప్రతినిధులు పి. అమర్‌నాథ్, బి. ప్రవీణ్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విజేతలకు ప్రైజులు అందించిన రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి





**విస్సన్నపేట,జనవరి 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, బిజెపి జిల్లా నాయకులు గుత్తా శివ సుబ్రహ్మణ్యం, టిడిపి యువ నాయకులు మాగంటి సత్యనారాయణ చౌదరి (నాని), కమతం సురేష్ తదితరులు నిర్వహించిన ముగ్గుల పోటీకి మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి పాల్గొని బహుమతులు పంపిణీ చేశారు. 30 వేల రూపాయల విలువ కలిగిన బహుమతులను అందించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు నక్కలపు శ్రీనివాసరావు (ఎన్ఎస్ టీవీ ప్రసాద్), పల్లెపాం రాంబాబు, రాయల కిట్టు, మాగంటి సత్య జయదీప్ తదితరులు పాల్గొన్నారు. తాత కుంట్ల గ్రామంలో నెక్కలపు శ్రీనివాసరావు అలియాస్ దాబా శ్రీను నాయకత్వంలో జరిగిన ముగ్గుల పోటీలో 10116 రూపాయలు ప్రథమ బహుమతిని మోటపోతుల సంధ్య (కలగర) గెలుపొందగా తిరువూరు ఎఎంసి వైస్ చైర్మన్ వైభవ్ జ్యుయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు సౌజన్యంతో ఉండవల్లి శ్రీదేవి చేతుల మీదుగా సంయుక్తంగా అందించారు. ద్వితీయ బహుమతి రామినేని రమ్య 8016 రూపాయలు సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడ మోహన రావు స్పాన్సర్ చేయగా డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు చేతులమీదుగా పంపిణీ చేశారు, తృతీయ బహుమతి 6116 రూపాయలు దివంగత డాక్టర్ కాట్రగడ్డ వెంకటేశ్వరరావు కుమారుడు రంజిత్ కుమార్ అలియాస్ చిన్ని స్పాన్సర్ చేయగా ఎన్ఆర్ఐ గిరిబాబు అందించారు. 4116 రూపాయల బహుమతిని నాలుగవ బహుమతిగా మారేపల్లి ధనలక్ష్మి గెలుపొందగా కోరుకొండ నరసింహారావు, వి ఎస్ శంకర్ కుమార్, కెవి నాగేశ్వరరావు అందించగా ఐదవ బహుమతి 2116 రూపాయలు కోట మౌనిక గెలుపొందగా సిహెచ్ రాజేంద్ర, దొడ్డా శ్రీనివాసరావు లు అందజేయడం జరిగింది. 1116 రూపాయల 3 బహుమతులను కాజ శ్రీనివాసరావు అందించారు, 1116 రూపాయలు ఐదు బహుమతులను జాలిపత్తి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఏ ప్రైజ్ పొందని వారికి ఒక బ్యాగుతో పాటు 500 రూపాయల సొమ్మును ప్రతి ఒక్క ఆడపడుచుకు వైభవ్ అధినేత కె.వి నాగేశ్వరావు సంక్రాంతి పండుగ రోజులలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని అందిస్తున్నామని చెప్పి ఇవ్వడం జరిగింది.

# హెల్మెట్ ధరించుదాం - ప్రాణాలు కాపాడుకుందాం



**నందిగామ,జనవరి 13 (వార్తాప్రభ) :** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా, మంగళవారం స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం నుండి రైతు పేట , సి ఎం రోడ్డు, గాంధీ సెంటర్ మీదుగా హెల్మెట్ ధరించి ఆర్టీవో ఎం పద్మావతి ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యం. పద్మావతి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడపడం వల్ల ప్రాణ రక్షణ జరుగుతుందని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అలాగే ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ వాహనాలు నడపాలని తెలిపారు. తదుపరి మోటార్ వాహన తనిఖీ అధికారి యం. పూర్ణిమ మాట్లాడుతూ రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా మనతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని పేర్కొన్నారు. టూ వీలర్ నడిపేటప్పుడు వాహనంలోని బ్రేకులు, హెడ్‌లైట్లు సరిగా పనిచేస్తున్నాయా లేదా తనిఖీ చేసుకోవాలని, నిర్దేశిత వేగ పరిమితిని పాటించాలని, ట్రాఫిక్ లైట్లు, సిగ్నల్స్ అనుసరించాలని, అలాగే డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, సి బుక్ తమ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయం పరిపాలన అధికారి బి ఎస్ కే ప్రభాకర లింగం, శ్రీ రామ్ డ్రైవింగ్ స్కూల్ ప్రెసిడెంట్ సి హెచ్ రామ రావు, హోండా , సుజుకి , హీరో , బజాజ్, యమహా మోటార్ వాహన డీలర్లు, పర్వతనేని సుభాష్ చంద్రబోస్ డ్రైవింగ్ స్కూల్ ట్రైనీలు, అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ ట్రైనీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సందడి సంక్రాంతి సంబరాలు





**అమలాపురం,జనవరి 13 (వార్తాప్రభ) :** సంక్రాంతి సంబరాలు కోనసీమ జిల్లా సుప్రసిద్ధ సాంస్కృతి సాంప్రదాయాలను ఐక్యత ప్రతిబింబించేలా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సిబ్బందికి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో సందడిగా సంక్రాంతి వేడుకలను సంక్రాంతి సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఘనంగా అధికారిక శైలిలో ముందస్తుగా నిర్వహించారు. ఈ వేడు కలలో కార్యాలయ సిబ్బంది,కుటుంబ సభ్యులతో సహా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని పండుగ సందడిని మరింత పెంచారన్నారు. కార్యాలయ ప్రాంగణాన్ని సంక్రాంతి సాంప్రదాయం ఉట్టిపడేలా అలంకరణలతో ముస్తాబు చేయగా, పండుగ వాతావరణం నెలకొందన్నారు. సంక్రాతి పండుగ ప్రాధాన్యతను తెలియజేసే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్యోగుల మధ్య స్నేహభావం,ఐక్యతను పెంపొందించేలా ఈ సంబరాలు సాగాయన్నారు. సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు ఉద్యోగుల మధ్య ఐక్యతను బలోపే తం చేస్తాయని,పరస్పర అవగాహనతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవల్లో నిబద్ధతతో పని చేసి ప్రభుత్వ సేవలు పట్ల ప్రజలలో విశ్వా సాన్ని మరింత పెంపొందించాల ని ఆయన సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ప్రసంగిస్తూ ప్లాస్టిక్ ను పూర్తిగా నిరోధిం చేందుకు ఎకో ఫ్రెండ్లీ ప్రకృతి సంరక్షణ పద్ధతులను ప్రతి ఒక్కరూ అవలంబించాలని సూచించారు. స్థానిక కలెక్టరేట్లో ఎకో ఫ్రెండ్లీ విధానానికి నాంది పలుకుతూ తొలి దశలో ప్లాస్టిక్ వాటర్ బాటిల్ కు ప్రత్యామ్నాయంగా స్టీల్ వాటర్ బాటిల్స్ ఉచితంగా అందించామని రెండో దశలో నేటి సంక్రాంతి రోజున మట్టి పాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. స్థానిక కలెక్టరేట్ నందు టీ గ్లాసులు మట్టి వి ఉపయోగించడం వచ్చే సోమ వారం నుంచి ఆరంభించను న్నట్లు తెలిపారు సంప్రదాయ విలువలు,సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా నిర్వ హించిన ఈ సంక్రాంతి సంబరాలు పాల్గొన్న వారందరికీ మధుర జ్ఞాపకంగా నిలిచా యన్నారు. డి ఆర్ ఓ కే మాధవి మాట్లాడుతూ మూడు రోజుల పాటు గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు,పశువుల ముంచెత్తుల వంటి సాంప్రదాయ కార్యక్రమాల ద్వారా అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆయన ఆదేశించారు. సంక్రాంతి పండుగ సంబరాలు శాంతియుతంగా, క్రమ శిక్షణతో జరపాలని అధికారులు ఆదేశించారు. కోడి పందాలు,జంతు హింస సంబంధిత కార్య క్రమాలు నిషేధించబడ్డాయన్నారు. ప్రజలు సంయమనం పాటించి ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. రంగవల్లులు,పట్టు వస్త్రాలు,పశువుల అలంకరణలు సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ సంతోషదాయకంగా జరుపుకోవాలన్నారు. గాలిపటాల పోటీలు, సాంస్కృ తిక కార్యక్రమాలు జిల్లా స్థాయి కమిటీల పర్యవేక్షణలో జరగాలన్నారు. చివరిగా ఎడ్ల బండి పై జిల్లా జాయింట్ కలెక్టర్ డిఆర్ఓలు కలెక్టరేట్ ప్రాంగణంలో పయనించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ అడపా ఉదయ్ భాస్కర్, ఏవో కాశీ విశ్వేశ్వరరావు వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్ ,కలెక్టరేట్ సిబ్బంది భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన ఆర్యవైశ్య సంఘం



**నందిగామ,జనవరి 13 (వార్తాప్రభ) :** ఆర్యవైశ్య సంఘం-నందిగామ వారిచే సంఘం నాయకుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో ప్రముఖ వస్త్ర వ్యాపారస్తులు,సేవాతత్పులు జవ్వాజి మాధవరావు జయంతి సందర్భంగా ఆయన ధర్మపత్ని జవ్వాజి రంగనాయకమ్మ వితరణ తో మకర సంక్రాంతి పర్వదినాన నిరుపేద ఆర్యవైశ్య పది కుటుంబాలకు 16 రకాల నిత్యావసర సరుకులను వారి కుమార్తె హారిక మనుమడు మోక్షజ్ఞ చేతులమీదుగా పంపిణీ గావించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ దివంగత జవ్వాజి మాధవరావు పట్టణంలోని అనేక దేవాలయాలకు విరాళములు ఇచ్చారని, ఆధ్యాత్మిక సామాజిక సేవకులని కొనియాడారు. వారిని స్మరిస్తూ మంగళవారం పది కుటుంబాలకు బియ్యం మరియు అనేక రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయించటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పబ్బతి జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు పోటీల్లో పాల్గొనాలి సీఐ రమేష్



**హనుమాన్ జంక్షన్,జనవరి 13 (వార్తాప్రభ) :** విద్యార్థుల్లో పోటీతత్వం క్రీడా స్ఫూర్తి పెంపొందించుకునేలా క్రీడల్లో పాల్గొనాలని సిఐ రమేష్ సూచించారు. హనుమాన్ జంక్షన్ లోని మేడేపూడి సుబ్బారావు షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో లయన్స్ క్లబ్, హనుమాన్ స్పోర్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ పాఠశాలలకు చెందిన 6నుండి 10వ తరగతి విద్యార్థులకు షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా పోటీ తత్వంతో పాటు మానసిక ఉల్లాసం ఏర్పడి ఏకాగ్రత పెంపొందుతుందని అన్నారు. చదువులతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాలు సాధించవచ్చు అని వీరమాచినేని శ్రీనివాసరావు విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు నండూరి శర్మ, అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర వీరమాచినేని నాగయ్య, షేక్ హుస్సేన్, మత్తి సాంబశివరావు, జరుగు శ్రీనివాసరావు, రాజగోపాల్, మేడేపూడి రామ్మోహనరావు, సంధ్య , మణి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగింటి ఆడపడుచు ఉండవల్లి శ్రీదేవికి ఘనసన్మానం



**విస్సన్నపేట,జనవరి 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఏపీ మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ తెలుగింటి ఆడపడుచు ఉండవల్లి శ్రీదేవికి ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు టిడిపి సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు పట్టు శాలువాతో పూల కుండీతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ గిరిబాబు, నెక్కలపు శ్రీనివాసరావు , నర్రా సుబ్బారావు మోరంపూడి రవి, రంగారావు, రాజశేఖర్, మాగంటి జయదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రంగన్నగూడెంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

### • మహిళలకు ముగ్గుల పోటీలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 13 (వార్తాప్రభ) :** భారతీయ సంస్కృతిలో భాగమైన సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదాయ సంక్రాంతి సంబరాలలో భాగంగా శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక మరియు గ్రామపంచాయతీ సర్పంచ్ కసుకుర్తి రంగామణి సంయుక్త ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. తొలి మూడు స్థానాలలో ఎన్.బాల భవాని, కొలుసు అరవింద మరియు కాట్రు అశ్విని నిలవగా మిగిలిన వారందరికీ కన్సలేషన్ బహుమతులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక ప్రతినిధి యడవల్లి పాండురంగారావు, మహిళా కమిటీ ప్రతినిధులు కసుకుర్తి సునంద, కొల్లి నాగలక్ష్మి, మొవ్వ లక్ష్మీ తులసి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలపై ఏసీపీకి వినతి

**రోడ్లపై సంతల కట్టడికి కోల రవీందర్ ముదిరాజ్ విజ్ఞప్తి**

**రోడ్లపై కూరగాయల విక్రయాలతో గంటల తరబడి ట్రాఫిక్ జామ్**

**సైలెన్సర్లు లేని బైక్‌ల శబ్ద కాలుష్యంపై చర్యలు తీసుకోవాలి**



**కుత్బుల్లాపూర్, జనవరి 13, (వార్తాప్రభ) :**ట్రాఫిక్ భద్రత వారోత్సవాల సందర్భంగా సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ సోమవారం ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి ని కలిసి నియోజకవర్గంలోని పలు ట్రాఫిక్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా బస్తీలలోని రోడ్లపై విచ్చలవిడిగా నిర్వహిస్తున్న వారాంతపు సంతల వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ఏసీపీ దృష్టికి తీసుకెళ్లారు.

**రోడ్లపై సంతలతో రాకపోకలకు అంతరాయం:**సూరారం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి, సూరారం కాలనీ రోడ్డు మరియు సాయిబాబా నగర్ వెళ్లే దారుల్లో ప్రతి వారం నిర్వహించే సంతల వల్ల గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోందని రవీందర్ ముదిరాజ్ వివరించారు. రోడ్లపైనే కూరగాయలు విక్రయించడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, దీనిని నియంత్రించి ట్రాఫిక్ సాఫీగా సాగేలా చూడాలని కోరారు.

**శబ్ద కాలుష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి:** యువత తమ బైక్‌లకు సైలెన్సర్లు తొలగించి విపరీతమైన శబ్దంతో, అతివేగంతో వాహనాలు నడుపుతున్నారని ఆయన ఫిర్యాదు చేశారు. ఈ భారీ శబ్దాల వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు భయాందోళనకు గురై అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాహనదారులపై మరియు నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అటువంటి వాహనాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కోల రవీందర్ ముదిరాజ్ విన్నవించిన సమస్యలపై ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి సానుకూలంగా స్పందించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై మరియు రోడ్లను ఆక్రమించే వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- ఎస్పీ రోహిత్ రాజు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం నాడు అరివ్ –అలివ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు సుజాతనగర్ మండల పరిసర ప్రాంతాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూజిల్లా వ్యాప్తంగా పది రోజుల పాటు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామని అన్నారురాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు,రవాణా,ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అరివ్ –అలివ్–2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని అన్నారు ూతీతీఱఙవ కార్యక్రమాన్ని జిల్లాలో మంగళవారం నాడు సుజాతనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల పరిసర ప్రాంతాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ట్రైనీ ఆర్డీఓ మురళి,జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి, ఆర్టీసి డిఎం రాజ్యలక్ష్మి,ఎంఆర్ఓ కృష్ణ,మోటారు వాహనాల అధికారులు వెంకట రమణ,వెంకట పుల్లయ్య,వైద్యారోగ్య శాఖ అధికారులు,సీఐలు ప్రతాప్,శ్రీలక్ష్మి,వెంకటేశ్వర్లు,సుజాతనగర్ ఎస్సై రమాదేవి,ఎస్సైలు రమణారెడ్డి,ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

## భోగి శుభాకాంక్షలు తెలిపిన దుర్గాప్రసాద్



**కూకట్ పల్లి, జనవరి 13(వార్తా ప్రభ):**భోగి సంక్రాంతి పండుగల సందర్భంగా ప్రజలకు సీనియర్ బిజెపి నాయకులు కళ్యాణి దుర్గాప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా పచ్చని తోరణాలు రంగవల్లులతో పండుగ సంబరాలు వెల్లివిరియాలని ప్రజలంతా ఆనందాన్ని పంచుకుంటూ ఈ పర్వదినాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాడి పంటలతో రైతులు సంతోషంగా ఉండాలని కార్మికులు ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో భోగభాగ్యాలు పొందాలని కోరుకున్నారు. సాంప్రదాయ పూజలు కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుంటూ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం శాంతి సమృద్ధి నిండాలని ఆకాంక్షిస్తూ సీనియర్ బిజెపి నాయకులు దుర్గాప్రసాద్ తన శుభాకాంక్షలను తెలిపారు.

# సిసి రోడ్లపై రంగుల హారివిల్లు!!

- అభివృద్ధి సాక్షిగా రంగవల్లుల హొయలు
- 20వ డివిజన్‌లో 'సంక్రాంతి' సంబరాలు
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజనరీ నాయకులు
- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజనరీ కలిగిన నాయకులు అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముగ్గుల పోటీల ముఖ్యఅతిథి గుండేటి రాజేష్ ప్రశంసించారు. ఈ మేరకు మంగళవారం రామగుండం నగరపాలక సంస్థ 20వ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రజిత ఆధ్వర్యంలో మహిళా సోదరీమణుల కోసం ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవతో డివిజన్‌లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లపై మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. ఒకప్పుడు గుంతలమయంగా ఉన్న వీధులు నేడు అభివృద్ధికి చిహ్నంగా సిసి రోడ్లుగా మారడం, వాటిపైనే తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఆడబిడ్డలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాజేష్ మాట్లాడుతూ..... ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని, అలాగే మన ఆచారాలను గౌరవించడంలో ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల తరపున మహిళలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందడిలో నాయకులు నరేష్, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, డివిజన్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం డివిజన్‌లో నూతనోత్సాహాన్ని నింపింది.

# రైల్వే స్టేషనే కాన్పు గదిగా!!

- ప్రాణదాతగా మారిన నర్సింగ్ ఆఫీసర్
- రామగుండం రైల్వే స్టేషన్‌లో ఉత్కంఠకు తెర
- ఎటువంటి వైద్య సామాగ్రి లేకున్నా ధైర్యంగా చికిత్స
- రజిత, రమను అభినందించిన రైల్వే అధికారులు, ప్రయాణికులు





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం రైల్వే స్టేషన్ వేదికగా ఒక ఉత్కంఠకు శుభం కార్డ్ పడింది. సమయస్ఫూర్తితో వ్యవహరించిన ఒక నర్సింగ్ ఆఫీసర్, మరో నర్సు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణీకి పురుడు పోసి ఇద్దరి ప్రాణాలను కాపాడారు. మానవత్వానికి నిలువుటద్దంగా నిలిచిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. అసలేం జరిగిందంటే? ధనపూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న ఒక గర్భిణీ మహిళకు, రైలు రామగుండం స్టేషన్‌కు చేరుకోగానే అకస్మాత్తుగా ప్రసవ వేదనలు మొదలయ్యాయి. నొప్పులు తీవ్రం కావడంతో ఆ మహిళ తీవ్ర ఇబ్బంది పడటం చూసి తోటి ప్రయాణికులు ఆందోళన చెందారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సరిగ్గా అదే సమయంలో, గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న దవ రజిత, మరో నర్సు రమ అక్కడికి చేరుకున్నారు. పరిస్థితి తీవ్రతను గమనించిన ఆమె, ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగారు. ఎటువంటి వైద్య పరికరాలు అందుబాటులో లేకపోయినప్పటికీ, తనకున్న అనుభవంతో స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌పైనే అత్యవసర చికిత్స అందించారు. నర్సింగ్ ఆఫీసర్ రజిత, రమ ధైర్యంగా వ్యవహరించి, సురక్షితంగా డెలివరీ నిర్వహించారు. తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉండటంతో అక్కడున్న వారంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆపదలో ఉన్నప్పుడు దైవంలా వచ్చి రెండు నిండు ప్రాణాలను కాపాడిన రజిత, రమపై ప్రయాణికులు, రైల్వే సిబ్బంది, స్థానికులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# వ్యతిరేక విధానాలపై "మహా" నిరసన!!

- సంక్రాంతి భోగి మంటల్లో వ్యతిరేక బిల్లుల దహనం
- ఉపాధి హామీ చట్టం రక్షణే ధ్యేయం
- విద్యుత్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం
- కేంద్ర మొండి వైఖరిపై పోరు ఆగదు
- ఐఎఫ్టియు జాతీయ సహాయ కార్యదర్శి, కె.విశ్వనాథ్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఐఎఫ్టియు, ఏఐకేఎంఎస్ పిలుపునిచ్చాయి. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లోని సీపీ భవన్ (విద్యానగర్) ఎదుట నిరసన ర్యాలీ చేపట్టి అనంతరం ముఖ్య నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు ఆరేల్లి కృష్ణ, జాతీయ సహాయ కార్యదర్శి కె.విశ్వనాథ్ అలాగే ఏఐకేఎంఎస్ జాతీయ సహాయ కార్యదర్శి బి. భాస్కర్ మాట్లాడుతూ కీలక అంశాలను ప్రస్తావించారు. ఎస్ కె ఎం పిలుపు మేరకు జనవరి 16న దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి, దానికి బదులుగా విబి జీ రాంజీ పథకాన్ని తీసుకురావడం సరైన నిర్ణయం కాదు అని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లు (ప్రైవేటీకరణ), విత్తన బిల్లు వంటి ప్రజా వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రైతు, కార్మిక వ్యతిరేక బిల్లుల ప్రతులను భోగి మంటల్లో దహనం చేసి నిరసన తెలపామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్, సురేందర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురండి

***విద్యుత్ సమస్యలపై అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన కార్పొరేషన్ రాగం నాగేందర్ యాదవ్***



**శేరిలింగంపల్లి,జనవరి 13 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపూనగర్, గోపినగర్ మరియు ప్రశాంతినగర్ లలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు మీ కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నందున,విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు,ఆరోగ్యం మరియు కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వినతి పత్రాన్ని కార్పొరేటర్ స్థానిక ప్రజలకు అందజేశారు. ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు గచ్చిబౌలి డివిజనల్ ఇంజనీర్ యాదగిరి,అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శివప్రసాద్,నల్లగండ్ల సెక్షన్ ఏఈ వెంకట్ నారాయణ రెడ్డి,గచ్చిబౌలి సెక్షన్ ఏఈ భాస్కర్,లైన్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్,మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ,సీనియర్ నాయకులు యాదా గౌడ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,బాపు నగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,గఫూర్,సుధాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి,గోపినగర్ అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ రమేష్,రవీందర్,ముసలయ్య, సత్యనారాయణ,మహేందర్ సింగ్,సుశీల, ముంతాజ్ బేగం, భారతమ్మ,ఖలీం,దస్తగిరి,అలీం, రాజు,పూర్ణ చందర్, సత్యం, కృష్ణ, మహేష్ చారి,ప్రవీణ్, సందీప్,వీరేందర్, ఏజాజ్,రవి, సాయికృష్ణ,ఆనంద్,వేణు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ వేళ...దొంగతనాల నివారణకు సరూర్ నగర్ పోలీసుల అవగాహన కార్యక్రమం.

### సీఐ సైదిరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.



**ఎల్బీనగర్/వార్తప్రభ (జనవరి 13):**సంక్రాంతి పండుగ సందర్భంగా ఊరు వెళ్లే ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సరూర్ నగర్ సీఐ వి. సైదిరెడ్డి ప్రారంభించి, ఆటో ద్వారా ప్రతి కాలనీ తిరుగుతూ ప్రజలకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ పీఎస్ అడ్మిన్ ఎస్ఐ గంగాధర్ రెడ్డి , డీఎస్ఐ శ్రవణ్ కుమార్ సహా ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## గొందళి సమాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.

**క్యాలెండర్ ను ఆవిష్కరించిన చైర్మన్లు గాంధీ, నిరంజన్**





**కూకట్ పల్లి, జనవరి 13(వార్తా ప్రభ):**గొందళి సమాజ్ అభివృద్ధి దిశగా కుల సంఘాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ,తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏక్నాథ్ దున్గే ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం పి ఎస్ సి చైర్మన్ అరికెపూడి గాంధీ వివేకానంద నగర్ ఆయన ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఖైరతాబాద్‌లోని ఆయన కార్యాలయంలో సంఘం సభ్యుల నడుమ క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ మాట్లాడుతూ సమాజ పురోగతికి ఐక్యత, పరస్పర సహకారం కీలకమని, కుల సంఘాలు కలిసిమెలిసి పనిచేసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ గొందళి సమాజ్ అభివృద్ధి కోసం రాష్ట్ర అధ్యక్షుడు ఏక్నాథ్ దున్గే నిరంతరం చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. విద్య, సంక్షేమం, సామాజిక ఐక్యత దిశగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి, సతీష్, తరుణ్, ప్రీతం, దత్తు రావు, టి. గురు, జి. సిద్ధు, కే. పండరీ, కే. పవన్‌తో పాటు గొందళి సమాజ్ సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ రణ్వంత్ కు ఘన సత్కారం



**హైదరాబాద్ :జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సంక్రాంతి పండుగ సందర్భంగా సుప్రసిద్ధ కంటి వైద్య నిపుణులు డాక్టర్ రణ్వంత్ ఉచితంగా చేసిన సేవలకు గుర్తింపు గా సత్యసాయి సేవా సమితి వెస్ట్ మల్కాజిగిరి సభ్యులు మంగళవారం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, కేశవ రావు, ఏవీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా వెల్లడి!!

**రామగుండం కార్యాలయంలో అందుబాటులో వివరాలు**

**రామగుండం మున్సిపల్ కమిషనర్ జే.అరుణ శ్రీ**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను మంగళవారం అధికారికంగా ప్రచురించారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ కమిషనర్ జె. అరుణశ్రీ ఈ జాబితాను ప్రదర్శించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో శాస్త్రీయతను పాటించినట్లు అధికారులు తెలిపారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు అలాగే సూచనలు ఏవైనా ఉంటే నిర్ణీత గడువులోగా తెలియజేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థకు చెందిన పలువురు ఉన్నతాధికారులుఅడిషనల్ కమిషనర్: మారుతి ప్రసాద్, సెక్రెటరీ: ఉమా మహేశ్వర్ రావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్: వెంకటేశ్వర్లు, ఎ.సి.పి: శ్రీహరి, టి.పి.ఎస్: నవీన్, సూపరింటెండెంట్: పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రచురించిన ఈ ముసాయిదా జాబితాను ఓటర్ల సౌకర్యార్థం కార్పొరేషన్ కార్యాలయంలోని నోటీసు బోర్డుపై అందుబాటులో ఉంచారు.

# ఎడిటోరియల్

## సంక్రాంతి బరిలో గెలిచేది కోడేనా ?

మన ఆచారాలు సంప్రదాయాలలో వినోదం ఉంది, అలాగే జీవ హింస వద్దు అని కూడా ఉంది. అయితే కోడి పందేలు సరదాగాఆడడం అన్నది ఉంది కానీ కత్తులు కాళ్ళకు కట్టి దారుణమైన పోటీలకు అవకాశం ఇవ్వడం ఎక్కడా లేదు. అయితే కాలక్రమంలో చూస్తే కనుక కోడి పందేలు అన్నవి చాలా పెద్ద స్థాయిలోకి వెళ్ళిపోయాయి. ఇందులోకి బడా శక్తులు కూడా రంగంలోకి దిగడంతో పాటు లక్షల రూపాయలు చేతులు మారడం సైతం జరుగుతోంది. దాంతో కోడి పందేల మీద న్యాయ స్థానాలు సీరియస్ అవుతున్నాయి. కఠినమైన ఆదేశాలు కూడా జారీ చేస్తున్నారు. కోడి పందేలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తాజాగా ఏపీ హైకోర్టు ఆదేశాలు కూడా జిల్లా అధికార యంత్రాంగానికి జారీ చేసింది. ఇక గ్రామ స్థాయిలో కోడి పందేలు ఎక్కడ కూడా జరగకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని కోరింది. అంతే కాదు, కేసులు కూడా పెట్టాలని ఆదేశించింది. ఈ విషయంలో దిగువ స్థాయి అధికారులు ఎవరైనా కూడా తగిన విధంగా వ్యవహరించకపోతే క్రమశిక్షణ చర్యలను తీసుకునే అధికారాన్ని కూడా జిల్లా యంత్రాంగానికి ఇచ్చింది. ఈసారి సంక్రాంతికి ముందే ఈ విధంగా కోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. మండల గ్రామ స్థాయిల వరకూ పోలీసులు రెవిన్యూ అధికారులతో కూడిన బృందాలు కోడి పందేలు జరగకుండా జల్లెడ పట్టాలని సూచనలు ఉన్నాయి. ఇదిలా ఉంటే బుధవారం నుంచి గోదావరి ప్రాంతంలో కోడి పందేలకు రంగం సిద్ధం అవుతోంది. పల్లెలన్నీ పందేల హోరుతో ఒక్క లెక్కన జూలు విదిలించుకుంటున్న నేపధ్యం ఉంది. కోడి పందేలు నిర్వహణ కోసం బరులు సైతం పూర్తి స్థాయిలో సిద్ధం అయిపోయార్యి. ఇక లెక్క చూస్తే ప్రతీ రెండు గ్రామ పంచాయతీలకు ఒకటి చొప్పున బరులని సిద్ధం చేస్తున్నారు. ఇక మరి కొన్ని చోట్ల అక్కడి గ్రామాలలో రెండేసి బరులు ఏర్పాటు చేసి మరీ పందేలకు సై అంటున్నారు. కోడి పందేలకు కూడా ఒక లీగ్ ఉంది అంటున్నారు. కోడి పందేల లీగ్ కేపీఎల్ అంటూ పెద్ద ఎత్తున దీనిపైన కూడా చర్చ జరుగుతోంది. ఏపీ అలాగే తెలంగాణా జిల్లాలలో సంక్రాంతి పండుగ వేళ కోడి పందేలు అన్నవి సాధారణం అయిపోయాయి. చట్టపరమైన ఆంక్షలు న్యాయపరమైన ఆదేశాలు ఒక వైపు ఉంటే భారీ స్థాయిలో బెట్టింగులు తో కోడి పందేలు జోరు చేస్తున్నాయి. ఆ విధంగా నిర్వాహకులు రహస్య బరులని ఏర్పాటు చేస్తూ తమ హవా సాగించేస్తున్నారు. కోడి పందెం రాయుళ్ళు వారితో పాటు స్థానికంగా ఉన్న రాజకీయ నాయకులు అలాగే బిగ్ షాట్స్ వ్యాపార ప్రముఖులు అంతా పెద్ద ఎత్తున ఈ కోడి పందేలలో పాల్గొంటున్నారు. ఇక కోడి పందేలు జరగకూడదని పట్టుదలతో పోలీసులు నిఘా పెట్టారు. అయినా ఎవరూ ఎక్కడా తగ్గకపోవడమే విశేషం. రాత్రివేళల్లో రహస్యంగా నిర్వహించే ఈ కోడి పందేలు అలాగే లక్షలు, కోట్లు చేతులు మారడం వంటి వ్యవహారాలు ఈ సంక్రాంతికి కూడా కీలకంగా ఉండబోతున్నాయి అంటున్నారు. కోడి పందేలు కాయడం తప్పు ఎవరైనా అలా చేస్తే కనుక కఠిన చర్యలు తీసుకుంటామని ఒక వైపు పోలీసు అధికారులు గట్టిగానే హెచ్చరిస్తున్నారు. సందడే సందడి : మరో వైపు చూస్తే సంక్రాంతి పండుగకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. దాంతో ఏపీలోని ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలలో కోడి పందేల బరులు పెద్ద ఎత్తున సిద్ధమవుతున్నాయి ఇంకో వైపు నుంచి చూస్తే బయట ప్రాంతాల నుంచి కోడి పందెం రాయుళు ఖ్భారీగానే ఈ ప్రాంతాలకు తరలివస్తున్నారు. పోలీసుల నిఘా, చట్టపరమైన ఆంక్షల వల్ల కోడి పందేలు రహస్యంగా రాత్రివేళల్లో, వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారని అంటున్నారు. అయితే ఈ విధంగా చేసే నిర్వాహకులు ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. అయినా ఎక్కడా ఆగుతాయా అన్నదే చర్చగా ఉంది. ఇదిలా ఉంటే కోడి పందేలు జరుగుతాయా లేక ఆపుతారా అన్నది చూడాల్సి ఉంది. ప్రతీ ఏడాది కోడి పందెం కట్టి మరీ గెలుస్తోంది. కత్తి కట్టి మరీ కదం తొక్కుతోంది. ఈసారి కోడి గెలుస్తుందా అంటే రానున్న మూడు రోజులలో ఏమిటి అన్నది తేలిపోతుంది.


## కోడి పందాలు చట్టరీత్యా నేరం

### 21 మందిపై బైండోవర్, 15 మందికి నోటీసులు అందజేసిన ఇబ్రహీంపట్నం పోలీసులు



ఇబ్రహీంపట్నం,జనవరి 13(వార్తా ప్రభ ప్రతినిధి):కోడి పందాలు నిర్వహించటం చట్టరీత్యా నేరమని విస్తృత ప్రచారం నిర్వహిస్తూ బరులు ఏర్పాటును అడ్డుకున్నారు ఇబ్రహీంపట్నం పోలీసులు. ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన బరులను మంగళవారం ధ్వంసం చేశారు. 21 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా బరులు ఏర్పాటు చేస్తున్న 15 మందికి నోటీసులు అందజేశారు. కోడి పందాలు, పేకాట శిబిరాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, అలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పుస్తక పఠనం శ్రేష్ఠము



పుస్తకాలు చదవాలి
విజ్ఞానం పొందాలి
మస్తకాల్లో బూజును
తక్షణమే దులపాలి
కన్నవారిని చూడాలి
కన్నీళ్లను తుడవాలి
కష్టాల వేళల్లో
మనోధైర్యం చూపాలి
గురువులను సేవించాలి
స్ఫూర్తిగా నిలబడాలి
మహాత్ముల జాడల్లో
అనునిత్యం నడవాలి
అహంకారం వదలాలి
వినయశీలురు కావాలి
అక్షర జ్యోతులు వెలిగించి
అజ్ఞానం తరమాలి

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు, ఎమ్మిగనూరు,సెల్:9966414580

# అయాన్ ఐ హాస్పిటల్లో అత్యాధునిక నేత్ర వైద్య చికిత్సలు

- పేదలకు అందుబాటులో ఆధునిక సాంకేతిక పరికరాల పరిజ్ఞానంతో వైద్యం
- హాస్పిటల్ నేత్ర వైద్యులు డాక్టర్ బషీర్ అహ్మద్



**విజయవాడ పశ్చిమ, జనవరి 13: (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక వన్ టౌన్ లోని అయాన్ ఐ హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలతో అత్యుత్తమ వైద్య చికిత్సను అందజేస్తున్నట్లు అయాన్ ఐ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బషీర్ అహ్మద్ చెప్పారు. మంగళవారం ఉదయం హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో నేత్ర చికిత్సలకు, పరీక్షలకు సంబంధించిన అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు కోటిన్నర రూపాయల వ్యయంతో ఈ పరికరాలను హాస్పిటల్లో ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. హాస్పిటల్ ఏర్పాటుచేసి 11 సంవత్సరాలు అయిందని చెప్పారు. తమ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన ఐఓఎల్ మాస్టర్ 700 పరికరం ద్వారా శుక్లాలకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని నిర్ధారించుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు తాను 45 వేలకు పైగా శుక్లాల ఆపరేషన్లను విజయవంతంగా చేయడం జరిగిందన్నారు. కళ్ళజోడుతో పని లేకుండా ఖచ్చితమైన నిర్ధారణతో శుక్లాల ఆపరేషన్ చేయడానికి వీలుగా ఈ మెషిన్ తెప్పించడం జరిగిందన్నారు. వన్ టౌన్ లో ఉన్న హాస్పిటల్లో ఇదే ఫస్ట్ మెషిన్ అని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే వన్ టౌన్ ప్రాంతంలో హాస్పిటల్ ఏర్పాటు చేసి తక్కువ ఫీజులతోనే వారికి నేత్ర వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో ఈ ప్రాంతంలో తాము హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. కేవలం 500 రూపాయల కన్సల్టేషన్ ఫీజు తో వేలాది రూపాయల విలువైన కంటి పరీక్షలను తాము సంపూర్తిగా చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్య నిపుణులు బషీర్ అహ్మద్ తో పాటుగా వావివాల రజనీకాంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# 44 వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి ఆధ్వర్యంలో స్థానికులకు మొక్కలు పంపిణీ



**విజయవాడ పశ్చిమ జనవరి 13: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 44వ డివిజన్ లేబర్ కాలనీ కమ్యూనిటీ హాలులో ప్రజలకు ఫల మరియు పూల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన మొక్కలు పెంచుదాం.. కాలుష్యాన్ని తగ్గిద్దాం అనే నినాదంతో విజయవాడ మున్సిపల్ కార్పేషన్ మొక్కల పెంపకం కార్యక్రమానికి పిలుపునిచ్చిందన్నారు. అందులో భాగంగా డివిజన్ కు 100 నుండి 200 మొక్కల చొప్పున పశ్చిమ నియోజకవర్గంలోని 22 డివిజన్లలో మొక్కలు నాటించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఈ నేపధ్యంలో 44వ డివిజన్ లేబర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించామని ఆమె వివరించారు .స్థానికులకు వివిధ రకాల పండ్లు, పూల మొక్కలను కార్పొరేటర్ రత్నకుమారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూప్ సి ఓ రాజేష్, ఆర్పీలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాల పన్ను బకాయిదారుల స్థలాలలో నోటీసు బోర్డులు ఏర్పాటు

### విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన





**విజయవాడ పశ్చిమ జనవరి 13: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఖాళీ స్థలాల పన్ను బకాయిదారుల స్థలాలలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేశారని విజయవాడ నగరపాలక సంస్థల డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన అన్నారు. మంగళవారం ఉదయం జోజి నగర్, విద్యార్థపురం, వెటర్నరీ కాలనీ, కండ్రిక, క్రీస్తు రాజు పురం ప్రాంతాలలో ఖాళీ స్థలాల పన్ను బకాయిదారుల స్థలాలలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) జి. సృజన మాట్లాడుతూ విజయవాడ నగర పాలక సంస్థ మూడు సర్కిల్స్ పరిధిలో గల ఖాళీ స్థలము పన్ను చెల్లించకుండా వున్న పన్ను బకాయి దారులను గుర్తించి, క్షేత్ర స్థాయిలో వారి ఖాళీ స్థలముల నందు నోటీసు బోర్డులను ఏర్పాటు చేసి నోటీసులు జారీ చేశారు. అందులో భాగంగా ఈ నెల 9 -2026 నుండి ఇప్పటి వరకు సుమారు 50 నోటీసు బోర్డులు వరకు ఏర్పాటు చేశారని, కావున విజయవాడ నగర ప్రజలు నగర పాలక సంస్థ వారికి సహకరించి వెంటనే వారి యొక్క ఖాళీ స్థలములపై గల పన్ను బకాయిలను వెంటనే చెల్లించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఏ యు బి శర్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేరీస్ స్టెల్లా కాలేజీలో ఉచిత కంటి వైద్య శిబిరం

### అయ్యాన్ హాస్పటల్ డాక్టర్ బషీర్ ఆధ్వర్యంలో స్టూడెంట్ టీచర్ల నుండి పెద్ద ఎత్తున స్పందన





**విజయవాడ పశ్చిమ జనవరి 13 ;(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ.మేరీస్ స్టెల్లా కళాశాలలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ కు చెందిన అయాన్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బషీర్ ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి ఉపాధ్యాయుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. అందరికీ ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి కంటిలో దోషాలు సమస్యలున్న పరీక్షలు నిర్వహించి, కళ్ళజోడు వేయటం లేదా కంటికి ఆపరేషన్ చేసే చేసే సదుపాయాలు అయాన్ ఆ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఈ సందర్భంగా డాక్టర్ బషీర్ వివరించారు.

# విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి గోసేవ..







**విజయవాడ పశ్చిమ జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి గుంటూరు జిల్లాలోని పెద వడ్లపూడి లోని గోశాల ను సందర్శించారు. బిజెపి నాయకుడు పాతూరి నాగభూషణం కి చెందిన గోశాల లో సుజనా చౌదరి గోమాతలకు ఆహారం పెట్టారు.. అదే విధంగా గోవులకు పూజ నీర్వహించారు.. వివిధ రకాల కూరగాయలు, పండ్లు, చిరు ధాన్యాలు సుజనా చౌదరి ఆవులకు ఆహారంగా అందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను పూజించడం మాహా పుణ్య కార్యంగా తీసుకోవాలన్నారు.. గోసేవ చేయడం గోవిందుడు సేవగా భావించాలన్నారు.. గోవుకు సంబంధించిన ఉత్పత్తులన్నీ మానవాళికి సంపూర్ణ ఆరోగ్యానిస్తాయని తెలిపారు.. ఇన్ని ఆవుల కు పోషణ ఇస్తూ పాతూరి నాగభూషణం మానవత్వం చాటుకుం టున్నారని కొనియాడారు.. కార్యక్రమం లో బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, , బీజేపీ రాష్ట్ర మీడియా కన్వీనర్ పాతూరి నాగభూ షణం తదితరులు పాల్గొన్నారు..

# ఇప్పటి వరకు 28,000 ఉచిత పండ్ల మరియు పూల మొక్కల పంపిణీ చేసాం

### విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్



**విజయవాడ పశ్చిమ జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటివరకు 28 వేల మొక్కలను పంపిణీ చేశామని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన నారా చంద్రబాబునాయుడు శంకల్పిస్తున్న హరిత ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ చేస్తున్న ఉచిత పండ్ల మరియు పూల మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఇప్పటివరకు 28 వేల మొక్కలను పంపిణీ చేశామని అన్నారు. అందులో మామిడి 6000, జామ 6000, నిమ్మ 6000 మరియు నూరువరహాలు 10,000 పంపిణీ చేశామని, సంక్రాంతి పండుగ తర్వాత గులాబీ మరియు మందార మొక్కలను కూడా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఉచిత పండ్ల మరియు పూల మొక్కల పంపిణీ కార్యక్రమం ద్వారా నగర కాలుష్యాన్ని తగ్గించే దిశగా విజయవాడ నగరపాలక సంస్థ పని చేస్తుందని ప్రజలందరూ దీనిలో భారీగా పాల్గొని వారు కూడా కాలుష్యాన్ని తగ్గించే ఈ కార్యక్రమంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుక ప్రజలందరికీ మరింత ఆనందం పంచాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీక అని, ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని, పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు.

# ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జిల్లా ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మన సంస్కృతీ, సంప్రదాయాలు ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగ అని.. ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# నాట్స్ చైర్మన్ కిషోర్ ను సత్కరించిన చలసాని ఆంజనేయులు





**విజయవాడ పశ్చిమ, జనవరి 13:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (ఎన్ ఎ టి ఎస్) నూతనచైర్మన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నంద కిషోర్ కంచర్ల కృష్ణా మిల్క్ యూనియన్ కివిచ్చేసిన సందర్భంగా ఆయనను పుష్ప గుచ్చం ఇచ్చి, శాలువా తో సత్కరించి మాజీ ముఖ్యమంత్రి నందమూరితారక రామారావు విగ్రహంను కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసానిఆంజనేయులు బహుకరించారు. ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగు వారి పట్ల నంద కిషోర్ కంచర్లకి ఉన్న అంకితభావం, నాయకత్వ పటిమకు గుర్తింపుగా ఈ గౌరవం వారికి దక్కిందని కొనియాడారు. ఈ సందర్భంగా నంద కిషోర్ కంచర్ల మాట్లాడుతూ భవిష్యత్తులో కృష్ణా మిల్క్యూనియన్ పాడి రైతులకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం ద్వారా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలు





**అనుమసముద్రంపేట జనవరి 13 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్పేట లోని బస్టాండ్ సెంటర్ లో మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి ముద్దుబిడ్డ,దివంగత మంత్రివర్యులు ,కీర్తిశేషులు,స్వర్గీయ మేకపాటి గౌతమ్ రెడ్డి సోదరులు ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ప్రజల మనిషి మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఏఎస్పేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి ఏఎస్ పేట మండల జడ్పిటిసి సభ్యురాలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ సూచనల మేరకు, నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి.వెంకట రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ.ఎస్.పేట బస్టాండ్ సెంటర్ నందు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువకులు భారీగా బాణసంచా కాల్చి తమ అభిమాన నాయకుడికి సంతోషంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం దివంగత డాక్టర్.వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి జన్మదినోత్సవ కేకును కట్ చేసి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక ఆకర్షణగా వున్న ప్లకార్డులను యువకులు చేతపట్టి తమ అభిమాన నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది కేక్ ను వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి మైనారిటీ అధ్యక్షులు మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానీ భాష మండల వైఎస్ఆర్ సిపి నాయకులు ఏ కోటిరెడ్డి కాటూరు జనార్ధన్ రెడ్డి అయిత వెంకటేశ్వర్లు జకీర్ వెంకటేశ్వర్ల రెడ్డి షేక్ రియాజ్ అహ్మద్ మోదీనా తిరుపతి రెడ్డి ఖాదర్ మండలములోని అన్నీ గ్రామ పంచాయతీల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## వార్తాప్రభ 2026 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ప్రారంభించిన ఎంపీపీ రామిశెట్టి.



**ముదినేపల్లి,జనవరి 13 (వార్తా ప్రభ)** 2026 వార్తా ప్రభ నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి, ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, వార్తాప్రభ రూపొందించిన 2026 నూతన క్యాలెండర్ ఎంతో ఆకర్షణీయంగా, అద్భుతంగా రూపొందించబడిందని ప్రశంసించారు. ప్రజలలో అవగాహన కల్పించే విధంగా, సమాజహిత కార్యక్రమాలకు దోహదపడే అంశాలతో క్యాలెండర్ రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు.మీడియా ప్రజలతో నిత్య సంబంధం కలిగి, సామాజిక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. వార్తాప్రభ పత్రిక ఇలాగే ప్రజా సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, అల్లూరు గ్రామ సర్పంచ్ శీలం రామకృష్ణ, కలిదిండి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బత్తిన కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్తా ప్రభ 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ఆంధ్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి, జనవరి 13 (వార్తాప్రభ)**వార్తాప్రభ 2026 సంవత్సర నూతన క్యాలెండర్‌ను రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ నాయకులు ఆంధ్రాజు శ్రీనివాసరావు మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్తాప్రభ దినపత్రిక సమాజ సేవ కొరకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో ఈ పత్రిక కీలక పాత్ర పోషించడం అభినందనీయమని అన్నారు. దినపత్రికలు ప్రజలకు స్వరం ఇవ్వడమే కాకుండా, సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మట్టగుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

## వార్తా ప్రభ 2026 క్యాలెండర్ను ఆవిష్కరించిన నల్లగోపుల వెంకట చలపతి.



**కలిదిండి, జనవరి 13 (వార్తాప్రభ)** వార్తాప్రభ 2026 సంవత్సర నూతన క్యాలెండర్‌ను జనసేన పార్టీ నాయకులు, ఆంధ్ర రాష్ట్ర కార్మికుల సంక్షేమ బోర్డు డైరెక్టర్ నల్లగోపుల వెంకట చలపతి మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్తాప్రభ దినపత్రిక సమాజ అభివృద్ధికి దోహదపడుతూ ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో ముందుంటుందని అన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో మీడియా కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, ఆ బాధ్యతను వార్తాప్రభ పత్రిక సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కట్టా రాజేష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్...



**కృత్తివెన్ను జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బంటుమిల్లి మండలం రామవరపు మోడీ గ్రామంలో ఇటీవల కాలంలో అకాల మరణం చెందిన కట్టా రాకేష్ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పెడన నియోజవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల టిడిపి అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు, డి సి చైర్మన్ బొర్రా కాశి, మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భూపతి రమేష్, మరియు గ్రామ టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు...


# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ

**జనసేన నాయకులు బాడిత శంకర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు**



**విజయవాడ పశ్చిమ, జనవరి 13, : (వార్తా ప్రభ ప్రతినిధి)** జనసేన పార్టీ నాయకులు బాడిత శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం పున్నమి ఘాట్ వద్ద జరిగిన ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుజనా చౌదరి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జనసేన నాయకులు శంకర్ మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాడిత శంకర్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు పేరిట ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, జనసేన కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ రావు, అత్తులూరి పెద్దబాబు, ఇంకా పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని సాధించిన టీ. మహాలక్ష్మికి 20వేల రూపాయలు విలువైన పట్టు చీరను ఎమ్మెల్యే సుజనా చౌదరి చేతుల మీదుగా అందించడం జరిగింది. అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు చీరలను అందజేశారు.

# కోదండ రామస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు.



**మచిలీపట్నం జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిన్న ఆకులమన్నాడు శ్రీ అభయ కోదండరామ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ధనుర్మాస ఉత్సవముల సందర్భంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఆలయ పాలకవర్గం , గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మహిళలచే ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన చిన్నారులు, యువతులు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులు వేసి ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా అలంకరించారు. సంక్రాంతి సంప్రదాయాలు, గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా రూపొందించిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతి పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమం ముగింపులో ముగ్గుల పోటీలలో పాల్గొన్న జూనియర్ విభాగం సీనియర్ విభాగం మహిళలకు వేర్వేరుగా బహుమతులు అందజేశారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు పాల్గొన్న మహిళలకు, సహకరించిన గ్రామ ప్రజలకు ఆలయ పాలకవర్గం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతి వల్ల రాష్ట్రం వెలిగిపోతుందన్నారు...

**● మైలవరంలో ఆ వెలుగు ఉందా....? ● మైలవరం అభివృద్ధిని గాలికి వదిలేశారు ● జనసేన పార్టీ నాయకులు బాడీ గార్డులుగా వ్యవహరిస్తున్నారు ● మైలవరంలో ప్రతిపక్షం అనేదే లేదు ● పవన్ కళ్యాణ్ జనసేన సిద్ధాంతాలను వదిలేసి సనాతన ధర్మం వైపు అడుగులు వేస్తున్నారు ● జనసేన పార్టీలో ఏ నాయకుడు కూడా సంతృప్తిగా లేడు ● జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శి పులిపాక ప్రకాష్ బాబు**



**జి.కొండూరు జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి):**అమరావతి రాజధాని వాళ్ళ రాష్ట్రం మొత్తం వెలిగిపోతుందని చెబుతున్న స్థానిక ఎమ్మెల్యే మరి మైలవరం నియోజకవర్గా నికి ఆ వెలుగు ఎందుకు చూపించడంలేదని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శి పులిపాక ప్రకాష్ బాబు అన్నారు.జి.కొండూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం పులిపాక ప్రకాష్ తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కూటమి నాయకులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు బాడీ గార్డు గాను,మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కి ఇక్కడ జనసేన ఇంచార్జ్ అక్కల గాంధీ,నాయకులు బాడీ గార్డులుగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు.పవన్ కళ్యాణ్ పార్టీ సిద్ధాంతాలను గాలికి వదిలేసి సనాతన ధర్మం వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు.జనసేన ప్రజా సమస్యల కోసం పనిచేయటం కోసమే పుట్టిందన్నారు.ఏడు సిద్ధాంతాలను జనసేన అధిష్టానం పూర్తిగా విస్మరించిందని, జనసేన పార్టీలో ఏ ఒక్క నాయకుడు సంతృప్తిగా లేదని ప్రకాష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ అమరావతి వెలిగిపోతుందంటూ ఎమ్మెల్యే వసంత ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్తున్నారని ప్రజలు ఆయన భావజాలాన్ని గమనిస్తున్నారని పులిపాక పేర్కొన్నారు.తాను ప్రజల గొంతుకనీ, నిత్యం ప్రజా సమస్యలపైనే పనిచేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని పులిపాక ప్రకాష్ బాబు కోరారు.అమరావతికి అనుకొని ఉన్న మైలవరంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ లో దీపారాధన లేదు, వీటిపిఎస్ పొల్యూషన్ సమస్య పరిష్కారం లేదు, విజయవాడ తర్వాత అతిపెద్ద పారిశ్రామిక వాడ కొండపల్లి ఐడిఏ లో పరిశ్రమలు ఒక్కొక్కటి గా మూతపడుతున్నాయని, దీంతో ఎంతో మంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. రాజధాని రావడం వల్ల మైలవరం ప్రాంతానికి ఒరిగిందేమీ లేదని,రోడ్లు అధ్వానం గా ఉన్నాయని,కూలిపోయిన వంతెనలు తిరిగి నిర్మించే పరిస్థితి లేదని అన్నారు. అమరావతిలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అమరావతిని బూచిగా చూపించి కాలయాపన చేస్తున్నారని ప్రకాష్ విమర్శించారు.

# అమరావతిలో అభివృద్ధి పనులు పరిగెత్తుంటే, సజ్జల విమర్శించడం సిగ్గుచేటు

**టిడిపి రాష్ట్ర అధికారి ప్రతినిధి పాతర్లరమేష్....**



**అమరావతి జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమరావతిలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తుంటే ఓర్వలేక సజ్జల తమ కూటమి ప్రభుత్వం పైన చంద్రబాబు లోకేష్ లపై విషం కక్కుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కనీసం వార్డు మెంబర్ కూడా కాలేదు. అలాంటి వ్యక్తి చట్టసభలు, పాలసీలు, ప్రభుత్వ విధానాలు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వ పాలనలో సజ్జల ప్రధాన సలహాదారుడిగా ప్రజల ధనాన్ని కాజేశారని,సజ్జల సలహాలు తీసుకున్నా జగన్‌రెడ్డి 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయాడని ఆయన అన్నారు. సజ్జలకు దమ్ము, ధైర్యం ఉంటే పార్టీలో నీ హెూదా ఏంటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు సొంత పార్టీలోని వారై సజ్జలను ఛీ కొడుతున్నారని, కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న మద్దతును చూసి ఓర్వలేక సజ్జల అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో పెరిగిపోయిన నేరాలు ఇప్పుడు నియంత్రణలోకి వచ్చాయని, ఇది చంద్రబాబు దృఢ సంకల్పానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో కూటమి పాలనలో 5.5 శాతం కేసులు తగ్గాయని ఆయన తెలిపారు. సజ్జల అనవసరంగా తమ కూటమి ప్రభుత్వం పై విమర్శించడం మానుకోవాలని ఆయన కోరారు.

## చాంపియన్ రైతుల పొలాలు పరిశీలన చేసిన ఏఓ



**చేజర్ల జనవరి 13 (వార్తాప్రభ)** మండలంలోని పెరుమాళ్ళపాడు మరియు పాతపాడు రైతు సేవా కేంద్రం నందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హిమబిందు మాట్లాడుతూ చాంపియన్ ఫార్మర్ రైతుల వరి పొలాలను పరిశీలించడం జరిగింది వారి పొలాలలో జింకు లోపాలను గుర్తించడం జరిగినది.కావున జింకు స్ప్రే చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా రైతులు అందరూ ఏపీ ఎఫ్ఆర్ పోర్టల్ రిజిస్టర్ కానీ వాళ్ళ పేర్లు రైతు సేవా కేంద్రం వారిగా వచ్చి ఉన్నాయి.వాళ్ళు వెంటనే ఆ రైతు సేవ కేంద్రంలో ఏపిఎఫ్ఆర్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అలానే ప్రతి రైతు సాగుచేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగినది.ఈకార్యక్రమంలో వివిఎలు మమత మాధురి మరియు రైతులు పాల్గొన్నారు

## భూక్య శ్రీను కు చైర్మన్ పరామర్శ



**ఇబ్రహీంపట్నం, జనవరి 13(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ లో పారుశుధ్య పనులు చేయించే మేస్త్రి భూక్యా శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు.కాలికి శాస్త్ర చికిత్స జరిగి విజయవాడ ట్రస్ట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శ్రీను మంగళవారం కొండపల్లి మున్సిపల్ చైర్మన్ మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు పరామర్శించారు. డాక్టర్ ను అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అధైర్యపడవలసిన అవసరం లేదని అండగా ఉంటామని శీను కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## కొల్లేరు పరిరక్షణపై వీడియో కాన్ఫరెన్స్



**మచిలీపట్నం జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య మంగళవారం సాయంత్రం విజయవాడ నుంచి కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాకారులతో కొల్లేరు సరస్సు పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వీడియో కాన్ఫరెన్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్సో నగరంలోని తన క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు.కొల్లేరు సరస్సు పరిరక్షణలో భాగంగా కాలుష్యాన్ని అరికట్టడం, నీటి నాణ్యతను మెరుగుపరచడం, సిల్టేషన్ నివారణ, జీవవైవిధ్యాన్ని కాపాడడం వంటి అంశాలపై ఛైర్మన్ చర్చించారు.కలెక్టర్ తో పాటు వీడియోకాన్ఫరెన్స్ లో కైకలూరు వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కేవీ రామ లింగాచార్యులు, గుడివాడ డి ఎల్ పి ఓ జి సంపత్ కుమారి పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జనవరి 13 (వార్తప్రభ)**పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మండలం, పోచంపల్లి గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను, అలాగే ఉపాధి హామీ పథకం కింద రూ.8 లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు గోకులం షెడ్డులను శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువత స్వయం ఉపాధి సాధించే దిశగా ముందుకు సాగుతారని తెలిపారు. అలాగే పశుపోషణకు తోడ్పడే గోకులం షెడ్డులు రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ సొసైటీ చైర్మన్ ముల్లంగి రామకృష్ణ రెడ్డి, సర్పంచ్ లక్ష్మి, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరవరం గ్రామ సొసైటీ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, మాజీ ఎంపీటీసీ మల్లేశ్వర రెడ్డి, పోచంపల్లి గ్రామ నాయకులు కామిరెడ్డి శ్రీనివాసురెడ్డి,పింగళి రామకృష్ణారెడ్డి, చింతారెడ్డి వెంకటనర్సిరెడ్డి,తిప్పిరెడ్డి నాగిరెడ్డి, సత్తి మోహన్ రావు, గోర్రెపాటి సుబ్బారావు, రాయపాటి గోపికూమార్, గోళ్ళ నాగరాజు, పులగం రాంబాబు, కనపర్తి బాలకృష్ణ మరియు గ్రామ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన కబడ్డీ పోటీలు



**రెడ్డిగూడెం జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రా – తెలంగాణ రాష్ట్రల స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఎల్ఆర్డీ స్పోర్ట్స్ అకాడమీ, రెండో బహుమతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ సూరంపాలెం, మూడో బహుమతి రెడ్డిగూడెం యూత్, నాలుగో బహుమతి జగజ్జీవన్ రాం టీం, ఐదో బహుమతి జగజ్జీవన్ రాం జూనియర్ టీం లు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జానలపాటి వేణుగోపాలరెడ్డి, సీనియర్ నాయకులు ఉయ్యూరు అంజిరెడ్డి, ముప్పిడి నాగేశ్వరరెడ్డి, యువనాయకుడు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, బొమ్మిన కోటేశ్వరరావు, ముత్తారెడ్డి, బండపల్లి శిఖామణి, అచ్చియ్య, రమేష్, రాజేష్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదా దేవి కళ్యాణం



**పెనుగంచిప్రోలు, జనవరి 13( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లోని శ్రీ శ్రీ శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదా కృష్ణుల కల్యాణం శ్రీ పరాంకుశం బాలకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. కొమరగిరి రామచంద్ర మూర్తి దంపతులు, గజ్జి కృష్ణమూర్తి దంపతులు, పీటల మీద కూర్చుని కళ్యాణాన్ని శా స్త్రోక్తం గా జరిపించారు. ఈ కార్యక్రమంలో కొమరగిరి రఘురామారావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కాకాని శ్రీనివాసరావు, రేగండ్ల రవికుమార్ మరియు నలమోలు శివరామ ప్రసాద్, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుడి లో ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలిపింది.

# నూతన సంవత్సరం యాదవ క్యాలెండర్ ని ఆవిష్కరించిన బి. సి.నేత భేరి



**శేరీలింగంపల్లి,జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాయదుర్గం దర్గా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బేరి మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ సంఘం స్థాపించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా గల్లి నుండి ఢిల్లీ వరకు యాదవుల జెండా ఎగరవేశామని అన్నారు. ఐక్యమత్యం కోసం యాదవుల్లో సామాజిక రంగంలో రాజకీయ రంగాలలో విద్యా ఉద్యోగ రంగాలలో రాణించాలని అన్నారు. మరి ముఖ్యంగా ప్రభుత్వాలు పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్న యాదవులకు ప్రభుత్వ స్థలాలలో బోరు వేసి పశువులకు మేత అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి యాదవుల అభివృద్ధి కోసం పాల ఉత్పత్తి మీద ఆధారపడి జీవిస్తున్న రైతన్నలను ఆదుకోవాలని అన్నారు. ఈ రోజు పరిస్థితుల్లో పాల వ్యాపారం యాదవుల చేతిలో నుంచి వేరే వర్గాల చేతిలోకి వెళ్ళిపోతున్నాయని అన్నారు. కంపెనీలు పెట్టి యాదవుల పాల వ్యాపారాన్ని దెబ్బతీస్తున్నారు అని అన్నారు. యాదవులకు కార్పొరేట్ స్థాయిలో పాల డైరీలు కేటాయింపులు జరగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు యాదవులు ఐక్యమత్యంతో బీసీలతో కలిసి రాబోయే రోజుల్లో రాజకీయంగా బలపడాలి అని అన్నారు ఎప్పుడైతే యాదవుల్లో రాజకీయ చైతన్య వస్తుందో అప్పుడే యాదవులకు రావాల్సిన వాటా బీసీలకు రావాల్సిన వాటా అందుతుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అల్లాడి యాదయ్య యాదవ్, నాగపురి మహేష్ యాదవ్ ఉపాధ్యక్షులు, నాగపురి కృష్ణ యాదవ్ ప్రధాన జయంతి కార్యదర్శి, బండ ప్రవీణ్ యాదవ్ ప్రధాన కార్యదర్శి, గోదా సుధాకర్ యాదవ్ జాయింట్ కార్యదర్శి,, దానబోయిన సాయికిరణ్ యాదవ్ జాయింట్ కార్యదర్శి, మెట్టు ప్రవీణ్ యాదవ్ కోశాధికారి, అంతేనా రాజేష్ యాదవ్ కోశాధికారి, నాగపురి అశోక్ యాదవ్ గోకుల్ యూత్ యువసేన అధ్యక్షులు, బండ ప్రభాకర్ ప్రభాకర్ యాదవ్ అంజుమాన్ కమిటీ సభ్యులు, నాగపురి శ్యామ్ యాదవ్, మరియు సంఘం పెద్దలు, మహిళా సోదరిమణులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు

## వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య

**వేములవాడ, జనవరి 13: (వార్తా ప్రభ ప్రతినిధి)** వేములవాడ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయము 6 గంటలకు అయ్యప్ప స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు వేద బ్రాహ్మణోత్వములతోనిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరంఉదయము ఎనిమిది గంటల నుండి అయ్యప్ప స్వామి

# తెలంగాణ యువత కోసం ఇన్స్టామార్ట్-వైఐఎస్యూ భాగస్వామ్యం

**వరంగల్: జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ రిటైల్ రంగాన్ని క్విక్ కామర్స్ పునర్నిర్మించడంతో పాటుగా వినియోగదారులు తమ రోజువారీ నిత్యావసర వస్తువులను ఎలా కొనుగోలు చేస్తారనే దానితో, సరఫరా గొలుసు, లాజిస్టిక్స్ అండ్ రిటైల్ కార్యకలాపాలలో నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులకు డిమాండ్ పెరిగింది. పరిశ్రమకు అవసరమైన రీతిలో నైపుణ్య అభివృద్ధిని పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తెలంగాణ చట్టం 2024 కింద ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (వైఐఎస్యూ), వేగంగా అభివృద్ధి చెందుతున్న క్విక్ కామర్స్ పరిశ్రమలో యువత కెరీర్లను నిర్మించుకోవడానికి వీలుగా నైపుణ్య ఆధారిత విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఇన్స్టామార్ట్ తో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. బహుళ-సంవత్సరాల పాటు అమలులో వుండే ఈ భాగస్వామ్యం ద్వారా తెలంగాణలో 5,000 మందికి పైగా యువతకు శిక్షణ ఇవ్వనుంది. ఈ సందర్భంగా తెలంగాణలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి.ఎల్.వి.ఎస్.ఎస్ సుబ్బారావు మాట్లాడుతూ... భారతదేశంలోని ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్ఫామ్ లలో ఒకటైన ఇన్స్టామార్ట్ తో భాగస్వామ్యం చేసుకోవడం తమకు సంతోషంగా ఉందన్నారు. ఈ రంగం అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి, యువ ప్రతిభను ఉద్యోగ సంబంధిత నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఇది తోడ్పడనుందన్నారు. స్విగ్గీ లిమిటెడ్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్




గిరీష్ మీనన్ మాట్లాడుతూ... భారతదేశం జనాభా సంబంధిత ప్రయోజనం అనేది పరిశ్రమకు ఒక అవకాశంతో పాటు ఒక బాధ్యత కూడా అన్నారు. దీని ద్వారా పరిశ్రమ పెద్ద ఎత్తున ఉద్యోగాలకు సిద్ధమయ్యే నైపుణ్యాలను పెంపొందించడంలో పెట్టుబడి పెట్టాలన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో తమ భాగస్వామ్యం సరఫరా చైన్, శీఘ్ర వాణిజ్య కార్యకలాపాల్లో వాస్తవ ప్రపంచ పాత్రలకు గ్రాడ్యుయేట్లను సిద్ధం చేసే ఆచరణాత్మక పరిశ్రమ-సమలేఖన అభ్యాస మార్గాలను సృష్టించడంపై దృష్టి పెడుతుందన్నారు.

# గోదావరిఖనిలో ఆధ్యాత్మిక వెల్లువ!!

- కనులపండువగా గోదా రంగనాథుల కల్యాణం ● కిటకిటలాడిన ఐబి కాలనీ వెంకన్న ఆలయం
- భక్తులకు తీర్థప్రసాదాలు, ఘనంగా అన్నదాన వితరణ ● లోక కల్యాణం కోసమే ఈ ఉత్సవం
- ఆలయ కమిటీ అధ్యక్షులు అర్చన సంతోష్ రావు అంబటి





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)**స్థానిక ఐబీ కాలనీ, బస్ డిపో పక్కన వెలసిన శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం మంగళవారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని భక్తుల జనసందోహం నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. 11:30 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మోత, సుగంధ భరిత పుష్పాలంకరణల మధ్య స్వామి, అమ్మవార్ల కల్యాణ ఘట్టం కనులపండువగా సాగింది. పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు ఈ పవిత్ర కల్యాణాన్ని వీక్షించి తన్మయత్వం చెందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు అర్చన ఉ సంతోష్ రావు అంబటి అలాగే కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. "లోక కల్యాణం కోసం, భక్తుల సుఖసంతోషాల కోసం ఏటా ఈ వేడుకను నిర్వహిస్తున్నాం. గోదా రంగనాథుల కల్యాణాన్ని దర్శించుకోవడం వల్ల కుటుంబాల్లో సమైక్యత, శుభ ఫలితాలు కలుగుతాయి" అని తెలిపారు. ఈ ఉత్సవానికి సహకరించిన దాతలకు, భక్తులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి, కల్యాణ నిర్వహణకు తోడ్పాటు అందించిన ప్రముఖులను కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు: సంతోష్ రావు అంబటి, జి. శ్రీనివాస్, పల్లెర్ల కృష్ణ ప్రసాద్, కోటేశ్వరరావు, మిట్ట శంకర్, ముప్పు రాజమౌళి, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# నేత్రదానంతో 'మహా' ప్రస్థానం!!

- మరణంలోనూ మరువని మానవత్వం ● కన్నీటి వీడ్కోలులోనూ కాంతి కిరణం ● భగవంత రెడ్డి నేత్రాలు దానం ● అభినందించిన సదాశయా ఫౌండేషన్ సభ్యులు

**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 13 (వార్తాప్రభ ప్రతినిధి)**మరణం తర్వాత కూడా మరో ఇద్దరికి చూపునివ్వవచ్చని నిరూపిస్తూ, ఒక కుటుంబం తీసుకున్న నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. మంచిర్యాల జిల్లా చెన్నూరుకు చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి జంగ భగవంత రెడ్డి అకాల మరణం చెందగా, ఆయన అంతిమ యాత్రలో నేత్రదానం అనే గొప్ప కార్యం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.....భగవంత రెడ్డి అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఆయన్ని హైదరాబాద్‌కు తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే ఆయన తుదిశ్వాస విడిచారు. తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కే.ఎస్.వాసు అవగాహనతో మృతుని కుమారుడు సతీష్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. తన తండ్రి ఇక లేరనే చేదు నిజాన్ని మింగుతూనే, ఆయన కళ్లు లోకాన్ని చూడాలనే ఉద్దేశంతో నేత్రదానానికి అంగీకరించారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది మృతుని నేత్రాలను సేకరించారు. ఈ నేత్రాల ద్వారా ఇద్దరు అంధులకు కొత్త చూపు లభించనుంది. విషాద సమయంలోనూ సామాజిక బాధ్యతను చాటుకున్న నేత్ర దాత కుటుంబ సభ్యులను



సదాశయ ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. మనిషి మరణించినా నేత్రదానం ద్వారా మరొకరి రూపంలో జీవించే అవకాశం ఉంటుంది అని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించడం ప్రభుత్వ లక్ష్యం- ఏసిపి నరేష్ రెడ్డి.

**కూకట్ పల్లి,జనవరి13(వార్తాప్రభ):**రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి వెల్లడించారు.రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈ పది రోజులపాటు రోడ్డు ప్రమాదాలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కూకట్పల్లి ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, ఆర్టీసీ డ్రైవర్లకు కండక్టర్లకు రోడ్డు భద్రత పైన అవగాహన కల్పించామని అన్నారు. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ ను కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు సైబరాబాద్ వ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో



కూకట్ పల్లి లా అండ్ ఆర్డర్ పోలీసులు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

## డివిజన్ అభివృద్ధికి పెద్దపీట:- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.

**ఎల్బీనగర్/వార్తప్రభ (జనవరి 13):** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని హయత్ నగర్ క బిజెపి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.డివిజన్, ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. డివిజన్ లో నిర్వహించిన ముగ్గుల పోటీ వేడుకల సభలో మాట్లాడిన ఆయన, భోగి, సంక్రాంతి, కనుమ పర్వదిన శు



భాకాంక్షలు తెలియజేశారు.సంక్రాంతి పండుగలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొంటూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు తమ మాతృభాషను, సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ఈ పండుగలు అందరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, ఐశ్వర్యం తీసుకురావాలని కోరారు

# చేజర్ల లో ఘనంగా మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

## రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నేతలు, యువత





**చేజర్ల జనవరి 13 (వార్తాప్రభ)** చేజెర్ల మండల కేంద్రంలో ఉన్న బోడిపాడు కొండారెడ్డి భవనంలో మంగళవారం చేజర్ల వైసీపీ నేతలు అద్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చేజర్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బోయళ్ల మాల కొండారెడ్డి సలహాలు సూచనలతో ఇక్కడ రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువత ఎక్కువగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ మెట్ట ప్రాంత అభివృద్ధి ప్రధాత మా మేకపాటి విక్రమ్ రెడ్డి నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఆయన జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలం నుంచి స్వచ్ఛందంగా 64 మంది రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# సినీ పక్కిలో చోరీ

## పట్టపగలే చోరీకి పాల్పడిన దుండగులు.

**మచిలీపట్నం జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం జిల్లా కోర్ట్ సెంటర్ లో గల ఓ బ్యాంకులో తన ఖాతాలో నుండి 1,60,000 రూపాయలు విత్ డ్రా చేసుకొని ద్విచక్ర వాహనంలో పెట్టుకొని వెళుతుండగా నాయుడు బట్టి సెంటర్లో వాహనంను నిలిపి హొటల్లో అల్పాహారం తింటున్నాడు.... అప్పటికే బ్యాంకు వద్ద నుండి ద్విచక్ర వాహనంపై ఫాలో అవుతున్న ఇద్దరు దుండగులు రెక్కీ నిర్వహించి ఖాతాదారుడను వెంబడిస్తున్నారు. నాయుడు బడ్డీ సెంటర్లో అల్పాహారం తింటున్న ఖాతాదారుడను చూసి తన ద్విచక్ర వాహనంలో ఉన్న 1,60,000 రూపాయలను సినీ పక్కిలో చోరీ చేశారు... లోబోదిబోమని బాధితుడు చిలకలపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు, టెక్నాలజీ ఉపయోగించి సిసి ఫుటేజ్ ల సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు.
కోడి పందాలు, జూద క్రీడలు నిషేదం.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.-..ఎస్ ఐ అర్జున్.



**పెనుగంచిప్రోలు, జనవరి 13( వార్త ప్రభ)** హైకోర్టు ఉత్తర్వులు కచ్చితంగా అందరూ పాటించాలి నవబు పేటలో ఏర్పాటు చేసిన బరులను ధ్వంసం చేసిన సీఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ అర్జున్, ఎమ్మార్వో శాంతిలక్ష్మి..కోడి పందాలు, బెట్టింగులు నిర్వహించుట, ప్రోత్సహించుట, పాల్గొనుట చట్టవిరుద్ధమని, పెనుగంచిప్రోలు మండలం లో ఎవరైనా కోడి పందాలు, గుండాట, బెట్టింగులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ హెచ్చరించారు.మండలం లో ఎక్కడా కోడి పందాలు, గుండాట, బెట్టింగులు జరగకుండా పోలీసు, రెవిన్యూ అధికారులు గట్టి నిఘా పెట్టామన్నారు. ఉత్తర్వులను అతిక్రమించినచో సంబంధిత చట్టముల ప్రకారం కేసులు నమోదు చేసి శిక్షించడంజరుగుతుందన్నారు. ఎక్కడైనా కోడి పందాలు, గుండాట, బెట్టింగులు నిర్వహిస్తున్నట్లు ఎవరైనా గుర్తిస్తే, వారిపై చట్టరీ చర్యలు తీసుకోవడం జరిగిందని పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పరవేశ్వరులు మండల రెవెన్యూ అధికారి శాంతి లక్ష్మి. పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




**హైదరాబాద్,జనవరి 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ ఆదర్శనగర్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణ ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహయ్య యాదవ్ ఆవిష్కరించారు. అఖిల భారత యాదవ మహాసభ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సందన వేణి మహేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర యాదవ యువ నాయకులు రిషి యాదవ్, రాజు యాదవ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ కుమార్ యాదవ్, జిల్లా నాయకులు కొండన్న యాదవ్, శ్రావణ్ యాదవ్, ఎంకే రాజేష్, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గోపికా గీతం

**(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురాం - 28**



కఱవైగళ్ పిన్ శెన్ఱు కానం శేరందుణ్బోం,
అఱివొన్ఱు మిల్లాద వాయ్?క్కులత్తు,
ఉంతన్నై పిఱవి పెఱుందనై ప్పుణ్ణియుం యాముడైయోం,
కుఱై ఒన్ఱుమిల్లాద గోవిందా,
ఉన్ తన్నోడు ఉఱవేల్ నమక్కు ఇంగొళిక్క ఒళియాదు,
అఱియాద పిళ్ళైగళోం అన్బినాల్,
ఉన్ తన్నై శిఱుపేరళైత్తనవుం శీఱి యరుళాదే,
ఇఱైవా! నీ తారాయ్ పఱై యేలోరెంబావాయ్ ?

భావ వివరణ:

ఓ శ్రీయదువంశ సంభూతుడ! (యాదవ వంశంలో ఉద్భవించిన ఓ కృష్ణా!)

మేము పశువుల వెనుక అడవులకు వెళ్లి, అక్కడే చద్దన్నం తిని పొట్టపోసుకునే అమాయకపు గొల్లవారము. జ్ఞానగంధం ఎరుగని మా అల్పమైన యాదవ కులంలో, సాక్షాత్తు పరమాత్ముడవైన నీవు జన్మించడం, మాతో కలిసి మెలిసి తిరగడం మేము చేసుకున్న మహా పుణ్యం.

ఏ కొరతా లేని ఓ గోవిందా! (లక్ష్మీప్రదుడా!) నీకూ మాకూ ఉన్న బంధం ఈనాటిది కాదు, ఇది జన్మజన్మల అనుబంధం. ఈ బంధాన్ని ఎవరూ త్రెంచలేరు, విడదీయలేరు.

మేము ఏమీ తెలియని ముగ్ధలం, పసిపిల్లల వంటి వారం. నీపై ఉన్న అతి చనువుతో, ప్రేమతో నీ వైభవాన్ని గుర్తించక నిన్ను ఏకవచనంతో పిలిచినా, లేదా చిన్న చిన్న పేర్లతో (కన్నా, కృష్ణా, యాదవా అని) పిలిచి ఉన్నా... మాపై కోపగించుకోకు స్వామీ! మా అజ్ఞానాన్ని, అపచారాలను మన్నించి, మమ్ములను కరుణించు.

మా కోరిక ఒక్కటే... నీ పాద సేవ. మాకు పురుషార్థాన్ని (మోక్షాన్ని/పఱైని) ప్రసాదించు ప్రభూ!

పరమార్థం (సందేశం):

ఈ పాశురం భగవంతుని పట్ల ఉండవలసిన 'అనన్యమైన భక్తిని' మరియు 'క్షమాపణ గుణాన్ని' (Naichyanusandhanam) తెలియజేస్తుంది.

జ్ఞానం కన్నా ప్రేమే మిన్న: భగవంతుని చేరడానికి పాండిత్యం అక్కర్లేదు, స్వచ్ఛమైన ప్రేమ ఉంటే చాలు. గొల్లవారు చదువుకోకపోయినా కృష్ణుని ప్రేమతో బంధించారు.

అవినాభావ సంబంధం: జీవాత్మకు, పరమాత్మకు మధ్య ఉండే బంధం విడదీయరానిది.

శరణాగతిలో వినయం: "మేము ఏమీ తెలియని వారము, మా తప్పులను మన్నించు" అని అడగడం ద్వారా అహంకారం నశించి, భగవంతుని అనుగ్రహం త్వరగా లభిస్తుంది.

భక్తుల విన్నపం: "ఓ గోవిందా! మాకు నీతో ఉన్న బంధం ఎప్పటికీ విడిపోనిది. తెలియక చేసిన మా తప్పులను మన్నించి, నీ సేవలో మమ్మల్ని తరింపజేయు."

// ఆండాళ్ తిరువడిగలే శరణం//

**-రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## ఆశాజ్యోతి హెూమ్ లోని పిల్లలకు భోగిపళ్లు పోసిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు





**హనుమాన్ జంక్షన్,జనవరి 13 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి వికలాంగుల హెూమ్ లో మంగళవారం సాయంత్రం హెూమ్ లోని పిల్లలతో గడిపారు. హెూమ్ లోని పిల్లలందరికీ స్వీట్స్ స్వయంగా అందించారు. భోగిపళ్ళు పోశారు.గత కొన్ని సంవత్సరాలుగా చైర్మన్ చలసాని ఆశాజ్యోతి హెూమ్ కు సహాయ సహకారాలు అందిస్తున్నారు.ఏ పండుగ వచ్చినా ముందుగా ఆశాజ్యోతి హెూమ్ లోని పిల్లలతో కలిసి గడిపిన తరువాతే ఇతర కార్యక్రమాలు చేస్తుంటారు. వాళ్ళతో బంధం పెనవేసుకుంది. ఆశాజ్యోతి లోకి ఆయన అడుగు పెట్టాగానే అన్నెం పున్నెం ఎరగని ఆ పిల్లలు ఆయనను చూసి కేరింతలు కొడుతుంటారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మాజీ సర్పంచ్ కాకాని అరుణ, ఏలూరు పార్లమెంట్ టిడిపి తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు వడ్డి వాసవి దేవి,పల్లగాని దుర్గాదేవి,ఆశాజ్యోతి వికలాంగుల హెూమ్ వ్యవస్థాపకులు మరీదు వెంకటస్వామి,సెక్రెటరీ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**గుడివాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** స్థానిక 19వ వార్డు బేతవోలు నివాసి సమ్మెట రాంబాబు ఆటోనగర్లో గ్లాస్ అండ్ స్టిక్కరింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తూ ఉండగా ఈనెల 9వ తేదీన అనారోగ్యంతో మ-రణించడం జరిగింది. మరణించిన ఆ కార్మిక కుటుంబాన్ని ది గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ (శ్రామిక హక్కుల పోరాట సంఘం అనుబంధం) కమిటీ పరామర్శించి మంగళవారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు టి. లక్ష్మణరావు, అధ్యక్షులు అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, నాయకులు మత్తి ఉపేంద్ర, కూనపు రెడ్డి, దుర్గ రాంబాబు, షేక్ మొహిద్దిన్, భాష, కల్వకుంట నాగరాజు, రెడ్డి నాగరాజు, షేక్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛ సంక్రాంతి.. స్వచ్ఛ పంచాయతీ వేడుకలు



**గుడివాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** గుడివాడ మండలం, రామనపూడి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ సంక్రాంతి -స్వచ్ఛ గ్రామ పంచాయతీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డివిల్‌పిఓ సునీత శర్మ, ఎంపిడిఓ బి వై విష్ణుప్రసాద్ మరియు డిప్యూటి ఎంపిడిఓ జి. శ్రీనివాసరావు అధికారులు పాల్గొన్నారు. రామనపూడి గ్రామ పంచాయతీలో నిర్వహించిన వివిధ కార్యకలాపాలు.. ఈ కార్యక్రమం సందర్భంగా రంగోలి పోటీలు నిర్వహించారు. అలాగే మ్యూజికల్ చైర్ గేమ్ నిర్వహించారు. అంతేగాక ఫోటోబూత్ కూడ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఈ-వ్యర్థాలు మరియు పండుగ సందర్భంగా కొబ్బరి చిప్పలు మరియు ఎండిన పువ్వుల తడి వ్యర్థాల సేకరణ కౌంటర్లు ఏర్పాటు



చేశారు.. ఈ క్రమంలో గాలిపటాల రూపంలో ఉపయోగపడే పర్యావరణ అనుకూల వస్తువులను ప్రదర్శించారు.

## వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో కనుల పండుగగా సంక్రాంతి సంబరాలు



**గుడివాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** స్థానిక వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలను విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలతో అత్యుత్సాహంతో జరుపుకున్నారు. పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా అలంకరించిన గంగిరెడ్లు, భోగి మంటలు, భోగి పళ్ళు పోయించుకున్న పిల్లలు, చెరకు గడలు, పాల పొంగులతో రంగు రంగుల మట్టి కుండలు, విద్యార్థులు అలంకరించిన బొమ్మల కొలువులు, సిరి మువ్వలతో ప్రతిధ్వనించే గంటల సవ్వడి, హరిదాసుల వస్త్ర ధారణలో విద్యార్థుల సందడి, గొబ్బెమ్మల చుట్టూ తిరుగుతూ గొబ్బి పాటలు పాడే బాలికలు, పట్టు పంచెలలో పండగ నాటి గ్రామీణ రైతులను తలపించే బాలురు, ఆకాశాన్ని తాకుతున్నాయా అనిపించి అబ్బురపరిచే గాలిపటాల పోటీ నడుమ వందలాది విద్యార్థులు అమితానందంతో సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. దీనిలో భాగంగా నోరూరించే సాంప్రదాయ పిండివంటల స్టాళ్లను విద్యార్థులు ఏర్పాటు చేశారు. బాలికలు కళాశాల ప్రాంగణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దారు. సంబరాలలో కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ వేములపల్లి



కోదండరామయ్య, అకడమిక్ డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి. ప్రసాదరావు, డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు..

● విధి నిర్వహణలో అలసిన ఉద్యోగులకు ఈ సంబరాలు ఎంతో ఆటవిడుపు అందించాయి.. కమీషనర్ మనోహర్





**గుడివాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘం సిబ్బంది ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి గత వారం రోజులుగా గుడివాడ పురపాలక సంఘ సిబ్బంది ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించి ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ చేతుల మీదుగా బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ మాట్లాడుతూ పురపాలక కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలియజేశారు. ప్రతిరోజు విధి నిర్వహణలో అలసిపోయిన సిబ్బందికి ఈ సంక్రాంతి సంబరాల ఆటవిడుపు ఎంతో ఉత్సాహాన్ని నింపాయని తెలిపారు. కలిసికట్టుగా అందరం ఈ సంక్రాంతి సంబరాలను జయప్రదం చేసామో అదేవిధంగా గుడివాడ అభివృద్ధికి కూడా అందరం కలిసికట్టుగా పనిచేసే అభివృద్ధి చేద్దామని సిబ్బందికి సూచించారు. అనంతరం పలు విభాగాల అధికారులకు మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ చేతుల మీదుగా చిరు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పవరం జంక్షన్ వద్ద కాలువల పూడిక తొలగింపు

● అక్రమాలపై కఠిన చర్యలు ● ఇంచార్జ్ కమిషనర్



**కాకినాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** నగరంలోని సర్పవరం జంక్షన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన పూడికలను తొలగించి, కాలువలపై ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సామాజికవేత్త పితాని రాము సర్పవరం జంక్షన్ వద్ద ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుకు కాలువలు శుభ్రం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఫిర్యాదు చేయగా, దీనిపై స్పందించిన ఇంచార్జ్ కమిషనర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. సర్పవరం జంక్షన్ నుండి బోట్ క్లబ్ వరకు ఉన్న ఫుట్‌పాత్, కాలువల పరిసరాలను ఆయన పరిశీలించారు. పరిశీలనలో పలు వ్యాపార సముదాయాలు కాలువలను మూసివేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టి, కాలువల శుభ్రతకు ఆటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. దీంతో కాలువల పూడికలు తొలగించేందుకు అవసరమైన మ్యాన్ హెూల్స్‌ను సంబంధిత వ్యాపార యాజమాన్యంతో ఏర్పాటు చేయించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు చేశారు, విశాఖ డైరీ ఎదురుగా ఉన్న మొదటి డివిజన్ వార్డులో నెలకొన్న సమస్యలపై స్థానిక ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమర్పించిన అర్జీలపై స్పందించిన కమిషనర్, డ్రైనేజీ నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలన నిర్వహిస్తున్నామని తెలిపారు. కాలువలపై అక్రమాలు తొలగించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ పృథ్వీచరణ్, ఈఈ ప్రవీణ్, సెంట్రింగ్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగాలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు

● నివాళులర్పించిన లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ చైర్మన్ కొత్త కొండబాబు



**జగ్గంపేట,జనవరి 13 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జగ్గంపేట లైన్స్ కంటి ఆసుపత్రి ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ మెల్విన్ జోన్స్ చిత్రపటానికి లైన్స్ క్లబ్స్ చైర్మన్ లయన్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. లైన్స్ డిస్టిక్ చైర్మన్ కొత్త కొండబాబు ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ మెల్విన్ జోన్స్ లైన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఏర్పాటు చేసి ప్రపంచవ్యాప్తంగా 210 దేశాలలో 14 లక్షల సభ్యులు గల ఏకైక సంస్థ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ భారతదేశంలో 487 డిస్టిక్ సంస్థ ఉన్నాయనిమెల్విన్ జోన్స్ స్ఫూర్తి తో జగ్గంపేటలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లైన్స్ కంటి ఆసుపత్రి డాక్టర్ దయానా వేములపల్లి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రంగవల్లులు సాంస్కృతిక ప్రతీకలు

● వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు..



**గుడివాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు మంగళవారం గుడివాడ ఓల్డ్ టౌన్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులతో రంగవల్లులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. రంగవల్లులకు న్యాయ నిర్ణయతగా డిస్టిక్ కోఆర్డినేటర్ శేగు బబిత వ్యవహరించారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అలాగే పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ కన్సలేషన్ ప్రైజ్ (బహుమతులు) నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మనకు పురాతనంగా వస్తున్న ఆచారాలను పిల్లలకి తెలియజేసే విధంగా మరియు వారిని ఉత్సాహపరుస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించామనీ తెలిపారు. ముఖ్యంగా ఈ పోటీలు మహిళలకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా మాత్రమే కాక, సామాజిక ఐక్యతకు ప్రతీక నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు, డిస్టిక్ కోఆర్డినేటర్ మరియు నేత్రదాన ప్రోత్సాహకులు గాదె మోహన్ బాబు మరియు స్కూల్ హెచ్ఎం డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి అందరూ సంతోషంగా జరుపుకోవాలి





**కంకిపాడు/పెనమలూరు,జనవరి 13 (వార్తాప్రభ) :** మండలంలోని పునాదిపాడు గ్రామంలోని కాల్వకట్టపై నివాసం ఉంటున్న నిరుపేదలకు తెలుగుదేశం పార్టీ కృష్ణ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ సంక్రాంతి పండగ సందర్భంగా స్వీట్స్ పంపిణీ చేశారు. హరికృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషం ఉండాలని కోరుకునే నియోజవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకాంక్షలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విదేశాల నుంచి వచ్చిన విదేశీయులను సంప్రదాయ పద్ధతులో శాలువాతో సన్మానించి స్వీట్స్ అందజేశారు. ప్రతి ఒక్కరు సంక్రాంతి జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జంపన వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, కొండ, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 17న కాకినాడలో సీఎం పర్యటన




**కాకినాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాకినాడలో పర్యటించనున్నారు.ఈ సందర్భంగా పర్యటన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించారు. 17 వ తేదిన కాకినాడ జిల్లా కాకినాడ లోని నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ (చీఫీజా) ప్రాంగణంలో నిర్వహించనున్న కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవుతున్న సందర్భంగా, ఆ కార్యక్రమానికి సంబందించిన బందోబస్తు ఏర్పాట్లను వివిధ శాకాధికారులతో కలిసి కాకినాడ జిల్లా ఎస్పీ పరిశీలించారు.

## పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ



**కంకిపాడు / పెనమలూరు,జనవరి 13 (వార్తాప్రభ) :** పెనమలూరు మండలం, గోసాల గ్రామంలోని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు దాత మహమ్మద్ ముస్తఫా సంక్రాంతి పండగ సందర్భంగా నూతన వస్త్రాలను అందజేశారు. వీటిని సర్పంచ్ సంగపు శ్రీనివాసరావు చేతుల మీదగా పారిశుధ్య కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా సంక్రాంతి పండగ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె కుర్మారావు, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని పూర్ణ వీరయ్య (బాబ్జి) చేతుల మీదుగ శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం.. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ యాదవుల అభ్యున్నతికి శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్, కేశంశెట్టి అజయ్ కుమార్, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు, నల్లం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,జనవరి 13 (వార్తాప్రభ) :**

# భవిష్యత్తును మార్చే ఒకే ఒక సాధనం "విద్య"

## "యాదవ వార్త" క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా యాదవ సంఘ నేతలతో మంత్రి కొలుసు పార్థ సారథి







**విజయవాడ, జనవరి 13 (వార్తాప్రభ) :** స్థానిక తాడిగడప లోని గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖామాత్యులు శ్రీ కొలుసు పార్థసారథి క్యాంప్ కార్యాలయంలో యాదవ వార్తా అసోసియేట్ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘ నాయకుల సమక్షంలో మంత్రి పార్థ సారథి "యాదవ వార్త" 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్తును మార్చే ఒకే ఒక్క సాధనం "విద్య" అని అన్నారు. యాదవ యువత విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల ద్వారా యువత లోని ప్రతిభను వెలికి తీసి వారు ఉన్నత స్థానాలు చేరేందుకు యాదవ సంఘాలు ప్రోత్సహించాలని సంఘం నాయకులకు ఉద్బోధించారు. అదేవిధంగా యాదవులకు ప్రభుత్వ పథకాలు మీద అవగాహన కల్పించాలని, తన వల్ల యాదవ జాతికి ఎటువంటి సహాయం చేయగలనో అంత వరకు చేస్తానని యాదవుల అభ్యున్నతి పాటుపడతా అన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా నేరుగా నన్ను సంప్రదించవచ్చు అన్నారు. సంఘాలు కూడా పారదర్శకంగా యాదవులకు నిస్వార్థంగా సేవ చేయాలని, నిస్వార్థంగా సేవ చేసేవారికి తన మద్దతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అటువంటి వారిని అందరూ వెన్ను దన్నుగా ఉండి ప్రోత్సహించాలని కోరారు.

యాదవులకు ఎటువంటి సహాయం కావాలన్న తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లోయ శివ శంకర్ యాదవ్, యాదవ ప్రముఖులు గౌరిపర్తి సాంబశివ రావు యాదవ్, కుక్కల గురునాథబాబు యాదవ్, నీలపాల కృష్ణారావు యాదవ్,చెన్నుబోయిన జయరాం యాదవ్,నల్లిబోయిన రమేష్ యాదవ్, నల్లిబోయిన వెంకటేశ్వర రావు యాదవ్, పోలేటి రవిశంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళలో సం'క్రాంతి' వెలుగులు...

● సంక్రాంతి కానుకగా పేదలకు ఇళ్ల పట్టాలు ● నెరవేరిన నాలుగు దశాబ్దాల పేదల కల ● అంతులేని ఆనందం... ● తడిబారిన కళ్ళతో లబ్దిదారుల హర్షాతిరేకాలు...



**విజయవాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** భావోద్వేగాలను అదుపు చేసుకోలేని ఒక ఆనందకరమైన పరిస్థితి. నాలుగు దశాబ్దాల కాలంగా నెరవేరని కల నేడు నిజమైంది. విజయవాడ నగరంలో మధ్య నియోజకవర్గంలో 58 డివిజన్ ప్రజలకు దశాబ్దాల పాటు ఎటువంటి చట్టబద్ధతలేని స్థలంలో గూడు నిర్మించుకుని నివాసం ఉంటున్న నిరుపేదలకు ఆనందాన్ని పంచే సంక్రాంతి పండుగ ముందే వచ్చింది. నాలుగున్నర దశాబ్దాల తర్వాత ప్రభుత్వ స్థలాల్లో చిన్న చిన్న ఇళ్లను నిర్మించుకొని నివాసం ఉంటున్న 51 మంది పేద నివాసితులకు కూటమి ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తూ జీ.ఓ నెంబర్ 30 నిబంధనల ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది. సర్వే నంబరు 24/10బి, 27/1బి లో 86.39 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు 70 కుటుంబాల వారు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గృహాలు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. ఆక్రమణ స్థలాల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఈ రోజు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ ఘుమేష్మాల మీద అమలులోకి తీసుకు రావడంతో పాటు సంక్రాంతి కానుకగా 51 మంది లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. ఇది పేదల ప్రభుత్వమని, పేదల ఆర్థిక అభివృద్ధికి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. అణగారిన వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పి 4 పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను పేద ప్రజలు అందిపుచ్చుకొని తమ తమ జీవితాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఇప్పటివరకు శాశ్వతనివాసాలు నిర్మించుకోలేని పరిస్థితుల్లో ఉన్న నివాసితులు ఇకముందు ధైర్యంగా తమ శక్తి మేరకు శాశ్వత నివాసాలు నిర్మించుకోవచ్చని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో నందమూరి నగర్ నివాసితులు ఈ ప్రాంత స్థలాలకు పట్టాలు కావాలని కోరిన నేపథ్యంలో అప్పుడు వారికి ఇచ్చిన హామీ నేడు నిజం చేశానన్నారు. నియోజకవర్గంలో ప్రజల మౌలిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం చేపడుతున్న కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత తనదేనన్నారు. సూపర్‌సిక్స్ హామీలలో భాగంగా చెప్పిన ప్రతి మాటను అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకొని పనిచేస్తుందన్నారు. ఇకనుంచి నందమూరి నగర్ వాసులు ధైర్యంగా తమ తమ ఇళ్ల నిర్మాణాలు చేపట్టుకోవచ్చన్నారు. నగరపాలక సంస్థ నుంచి ఇంటి ప్లాన్లు, బ్యాంకుల నుంచి రుణాలు కూడా పొందేందుకు ఈ పట్టాలు ఉపయోగపడతాయన్నారు. పట్టాలు పొందిన లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెలకట్టలేనిదన్నారు. నియోజకవర్గంలో ఎప్పుడు ఎవరికి ఎటువంటి అవసరం వచ్చినా తక్షణం స్పందించేందుకు ఈ ప్రాంతంలో కూడా ఒక కార్యాలయం ఏర్పాటు చేశానన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, ఉత్తర మండలం ఎమ్మార్వో సూర్యా రావు, నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, మాజీ కార్పొరేటర్ ఎరుబోతు శ్రావణి, స్థానిక నాయకులు బి. ఆర్. సోమేశ్వరరావు, ఆళ్ళ రామారావు, నవనీతం సాంబశివరావు సహా పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు సీఎం అండ

● ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు - తక్షణ సాయంగా రూ.25 వేల ఆర్థిక సహాయం ● రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు వెల్లడి





**రౌతులపూడి,జనవరి 13 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంకపల్లెలో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తి స్థాయిలో అండగా ఉంటారని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలిపారు. సంక్రాంతి పండుగ వేళ చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో 38 తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమవడం తీవ్ర విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారని సానా సతీష్ బాబు తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే వరపుల సత్యప్రభతో కలిసి సార్లంకపల్లెలోని అగ్నిప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా 38 కుటుంబాలను వ్యక్తిగతంగా పలకరిస్తూ వారికి ధైర్యం చెప్పారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి తక్షణ సాయంగా రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని, నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రిని ఎమ్మెల్యే వరపుల సత్యప్రభతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ, అగ్నిప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సున్నితంగా స్పందించి బాధితులకు శాశ్వత పరిష్కారంగా కొత్త ఇళ్లను మంజూరు చేయాలని ఇప్పటికే కీలక ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కొత్త ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు బాధితులకు అవసరమైన వసతి, ఆహారం అందించాలని అధికారులకు సీఎం సూచించినట్లు వెల్లడించారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు తదితర ముఖ్యమైన పత్రాలను తిరిగి జారీ చేసేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. బాధితులకు ఎలాంటి లోటు లేకుండా కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయక చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత రాత్రి నుంచే స్థానిక ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ ఘటనపై స్పందించి బాధితులకు సహాయక చర్యలు అందిస్తూ అండగా నిలిచారని సానా సతీష్ బాబు అన్నారు. నేటి నుంచే బాధితులకు శాశ్వత గృహాల నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టనున్నారని ఆయన తెలిపారు. ప్రతిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజులలో ఈ అగ్నిప్రమాదం జరగటం దురదృష్టకరమన్నారు. బాధితులకు అండగా ఉంటానని మరోసారి ఇచ్చారు వారికి కావలసిన నిత్యవసర సరుకులు భోజన సదుపాయాలు సమకూరుస్తామని హామీ ఇచ్చారు.ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జిరెడ్డి,ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి,రాష్ట్ర రోడ్డు డవలెప్మెంట్ డైరెక్టర్ వెన్నా శివ బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై కఠిన చర్యలు

## –జిల్లా రవాణా శాఖ సంయుక్త కమిషనర్



**విజయవాడ, జనవరి 13 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా రవాణా శాఖ సంయుక్త కమిషనర్ తెలిపారు. గత ఐదు రోజులుగా ఆర్టిజిఎస్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేర్ మానిటరింగ్ టీమ్స్ ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టిసి నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24ఐ7 హెల్ప్‌లైన్ నెంబర్ -- 92816 07001 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన 2 బస్సులపై కేసులు నమోదు చేసి ? 20,000/- జరిమానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర నిబంధనలు ఉల్లంఘించిన 92 బస్సులపై కేసులు నమోదు చేసి 3,43,650/- జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీలు మరియు పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎన్టీఆర్ జిల్లా రవాణా శాఖ సంయుక్త కమిషనర్ ఎ . మోహన్ ఈ ప్రకటనలో తెలిపారు.

# ప్రయాణికుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

● అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందే ● ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి ● నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపర చర్యలు తప్పవు ● అధిక ధరలు వసూలు చేస్తే కేసులు నమోదు ● సంయుక్త రవాణా కమిషనర్ (జేటీసీ) ఎ.మోహన్



**విజయవాడ,జనవరి 13 (వార్తాప్రభ) :** ప్రయాణికుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రయాణికులపట్ల మర్యాదగా ప్రవర్తించాలని, వాహనాల్లో తప్పనిసరిగా అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందేనని. సంయుక్త రవాణా కమిషనర్ (జేటీసీ) ఎ.మోహన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వెళ్తున్న ప్రయాణికుల నుంచి అధిక ధరలు వసూలు చేసినా, దురుసుగా ప్రవర్తించినా ఊరుకునేది లేదన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. సంక్రాంతి నేపథ్యంలో స్థానిక డీటీసీ కార్యాలయంలో శుక్రవారం నాడు ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రైవేటు ట్రావెల్స్ యజమానులు, ప్రతినిధులతో సమావేశంను నిర్వహించామన్నారు. సంక్రాంతి పండగను ఆసరాగా తీసుకొని కొన్ని ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల యజమానులు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తున్నాయని, అలాంటి వాహనాలపై కేసులు నమోదు చేయడంతోపాటు వాహనాలను సీజ్ చేయడం కూడా జరుగుతుం దన్నారు. ప్రయాణికులకు నిబంధనల మే–రకు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే మోటారు వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి, విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, ఇతర ప్రయాణ వాహనాలు తప్పనిసరిగా ప్రయాణికుల వివరాలను, వాహన రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వాహన యజమానులు, డ్రైవర్ల నుంచి ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా 9281607001 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేయవచ్చని జేటీసీ ఎ.మోహన్ సూచించారు.

# లక్ష్మీపురంలో రీ సర్వే పై అవగాహన సదస్సు




**కృత్తివెన్ను,జనవరి 13 (వార్తాప్రభ) :** రీ సర్వే పై రైతులు తమ భూముల వివరాల కోసం ఎల్పీఎం నెంబర్ ఉపయోగించి కోవాలని తాహసిల్దార్ శశికుమార్ అన్నారు. లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం రీ సర్వే అనంతరం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ లక్ష్మీపురం రెవెన్యూ గ్రామంలో రీ సర్వే పూర్తయిందని రైతులకు వివరించారు. రీ సర్వేలు నమోదైన భూముల వివరాలను రైతులకు ఈ సదస్సులో వివరించారు. రీ సర్వేలో ఏమైనా తప్పులు ఉంటే రైతులు సరిచేసుకోవచ్చునన్నారు. రీ సర్వే వివరాలు గ్రామ సచివాలయం లోనూ, గ్రామ వీఆర్వో దగ్గర అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు పరిశీలించుకుని ఏమైనా తప్పులు ఉంటే అర్జీలు ద్వారా స్థానిక రెవిన్యూ అధికారులకు తెలియపరచాలన్నారు. అలాగే లక్ష్మీపురం గ్రామంలో పండుగ పేరుతో కోడిపందాలు, జూదాలు లాంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక సర్పంచ్ పులగం సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీపాదం శ్రీనివాసరావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ముగ్గుల పోటీలు



**కంకిపాడు, జనవరి 13 (వార్తాప్రభ) :** మండలంలోని ఉప్పలూరు గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనకోటేశ్వరరావు, ఎంపీపీ నెర్సు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతిగా వాషింగ్ మిషన్, రెండో బహుమతి ఎల్ఈడి టీవీ, మూడవ బహుమతి సైకిల్ ను టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టుపాటి శివరాం కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని కోలవెన్ను గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా కోదండ రామాలయం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొబ్బ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ మోహన్ మహిళలు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో మహిళలు ముందు ఉండాలి

● ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ఇచ్చిన మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్



**నందిగామ,జనవరి 13 (వార్తాప్రభ) :** మంగళవారం స్థానిక మార్కెటింగ్ యార్డులో చైర్మన్ పిట్టల శ్రీదేవి, వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ ల ఆర్థిక సహకారంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ ఈ సందర్భంగా భా జ పా పట్టణ పార్టీ అధ్యక్షుడు మునగంటి కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో చైర్మన్ శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని దాంట్లో భాగంగానే భారతీయ జనతా పార్టీ రంగవల్లులు పోటీలు పెట్టి మహిళలను అన్ని రంగాలలో పోటీలకు తయారుగా ఉండాలని తెలిపారు. వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాల ప్రసాద్ మాట్లాడుతూ చిన్నప్పటినుంచి మహిళలు ఓపికగా ముగ్గులైయడం ద్వారానే వాళ్లలో సహనం పెరిగి సంసార బాధ్యతలు తీరిక మోస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోరుగండి నరసింహారావు, ఓబీసీమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి తొర్లికొండ సీతారామయ్య, జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ పట్టణ పట్టణ ప్రధాన కార్యదర్శి తుటారి కృష్ణ, మాజీ అసెంబ్లీ కూకన్వీనర్ తిరుమల శ్రీనివాసరావు,ఓబి సి మోర్చా కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్, పార్టీమాజీ అధ్యక్షుడు లక్ష్మణరావు, గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ మౌనిక, బీసీ నాయకులు ముచ్చింతాల శ్రీనివాసరావు పిట్టల గంగాధర్ రావు, కొమ్మినేని సత్యనారాయణ, జనసేన రాజేష్, పోలిశెట్టి వరుణ్, కొట్టేబద్రి రామిరెడ్డి, రమేష్, మహిళామోర్చ రజియా బేగం, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188